@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

మంగళవారం
10 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :127
పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్పూర్ తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

కేసీఆర్ తప్పులకు ప్రజలపై అప్పుల భారం

- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించాం
- సీఎం రేవంత్‌రెడ్డి
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం
- కాంట్రాక్టర్లకు 20వ తేదీలోపు బిల్లుల చెల్లింపు
- కొడంగల్ అభివృద్ధికి రూ.9,050 కోట్ల పనులకు శ్రీకారం



లగచర్ల/కొడంగల్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఒకప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, వాటి వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు సంబంధించి మూడేళ్లలోనే రూ.2 లక్షల కోట్లు చెల్లించామని వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడోరోజు పర్యటన కొనసాగింది. దుద్యాల మండలం పోలేపల్లిలోని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలతో కలిసి పాదయాత్రగా లగచర్లకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పన్నుల రూపంలో రాష్ట్ర - మిగతా 9లో



ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం

- దేశద్రోహి' ఆరోపణలపై రాహుల్ ఫైర్..
- మోదీకి బహిరంగ చర్చకు సవాల్!
- 'ఎవరూ దేశద్రోహులు? విదేశీ శక్తుల చేతుల్లో ఉన్నదెవరు?'
- ఏ సమయంలోనైనా.. ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం
- జవాన్లు ప్రధాని వ్యాఖ్యలను నమ్మలేదంటూ రాహుల్ వ్యాఖ్యలు



డీలిమిటేషన్ బిల్లు కోసమే పార్లమెంట్ ప్రొరోగేషన్ ఆలస్యం

- బీజేపీపై కాంగ్రెస్ ఫైర్!
- 88 రోజులైనా ప్రొరోగ్ కాని పార్లమెంట్ సమావేశాలు
- మోదీకి ఖర్గే నాలుగు లేఖలు రాసినా స్పందన లేదు
- అమిత్ షాకు సమయం ఇచ్చేందుకే జాప్యమంటూ జైరాం రమేశ్ ఆరోపణ



ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

- చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని స్పష్టం చేసిన పీఎంఓ
- శాంతి స్థాపనకు అవసరమైన అన్ని చర్యలకు సహకరించేందుకు భారత్ సిద్ధమని వెల్లడి
- యుద్ధాన్ని ముగించేలా ఇతర దేశాల నేతలతో భారత్ చర్చలు జరపాలని కోరిన జెలెన్‌స్కీ
- ఆహార భద్రత, ఇంధన రక్షణపై అన్ని పక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు జైశంకర్ స్పష్టీకరణ

పదేళ్లలోనే పెను మార్పు.. భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు



- 27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గిన పేదరికం
- తీవ్ర పేదరికం నుంచి బయటపడిన 49.6 కోట్ల మంది
- భారత్ పురోగతిని ప్రశంసించిన ప్రపంచ బ్యాంకు
- పేదల్లో 57 శాతం మంది ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోనే
- 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరిన కుటుంబాల ఖర్చు

వాయిదాల వలయంలో కృష్ణా, గోదావరి బోర్డులు!

- ఆరుసార్లు వాయిదా పడిన కేఆర్ఎంబీ భేటీ
- 20 నెలలుగా జీఆర్ఎంబీ సమావేశం లేదు
- పరిష్కారానికి నోచుకోని కీలక జల సమస్యలు



హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నదీ జలాల వివాదాలకు పరిష్కారం చూపాల్సిన కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల సమావేశాలు వాయిదాల పర్వంగా మారాయి. కీలక సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన భేటీలు పదేపదే వాయిదా పడుతుండటంతో జల వివాదాల పరిష్కారం మరింత జాప్యమవుతోంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం ఏకంగా ఆరుసార్లు వాయిదా పడగా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు - మిగతా 9లో

88 రోజులుగా ప్రొరోగ్ కాని పార్లమెంట్!



- 18 ఏళ్ల రికార్డు బద్దలు..
- 2008 నాటి 87 రోజుల రికార్డు బద్దలు
- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల కోసమేనా జాప్యం?
- ప్రొరోగేషన్‌పై రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదు

తెలంగాణలో చివరి దశకు ఎస్ఐఆర్!



- 70 లక్షలకు పైగా ఓట్లు తగ్గే అవకాశం
- 2.61 కోట్ల ఓట్లకు ఆమోదం
- మరో 25 వేల నోటీసుల విచారణ పెండింగ్

హైదరాబాద్

తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. నోటీసులు, అభ్యంతరాల పరిష్కారంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన తుది దశకు చేరడంతో రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకు 2,61,74,795 మంది ఓటర్ల పేర్లకు తుది జాబితా కోసం ఆమోదం లభించింది. మరో 25 వేల నోటీసులపై మాత్రమే విచారణ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మొ త్తం మీద రాష్ట్రంలో సుమారు 70 లక్షలకు పైగా ఓట్లు - మిగతా 9లో



ఎర్రకోట పేలుడు తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం

- ఏడాదిలో 300 మందికి పైగా అరెస్టు
- విదేశాల నుంచి 73 మంది మోస్ట్ వాంటెడ్ నిందితుల అప్పగింత
- 'ప్రహార్' వ్యూహంతో నెట్‌వర్క్‌లపై నిఘా
- 'ప్రహార్'తో ఉగ్రవాదంపై ప్రత్యేక వ్యూహం

చారిత్రక బావులకు కొత్త ఊపిరి..



తెలంగాణలో బావుల పునరుద్ధరణకు 'మీ బావి' ఉద్యమం ప్రారంభం
వారసత్వ పరిరక్షణ సంస్థ అకర్మా ఆధ్వర్యంలో బృహత్ కార్యక్రమం
నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు బావులను జలవనరులుగా మార్చడమే లక్ష్యం
అవగాహన కల్పించేందుకు కేటీఆర్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్, చర్చాగోష్ఠి ఏర్పాటు
ఇప్పటికే పునరుద్ధరించిన బావులతో ఏటా 500 లక్షల లీటర్ల నీరు భూమిలోకి ఇంకుతోందని వెల్లడి

సంపాదకీయం

మోదీ ఎదురుదాడి పని చేస్తుందా?

ప్రధాని మోదీ పట్ల ప్రజల విశ్వాసం తగ్గటం 2024 లోక్‌సభ ఎన్నికల నుంచే మొదలై 'సర్' పేరిట కోట్లాది మంది ఓట్లను మాయం చేయడంతో పుంజుకుంటుండగా, ఆయన తన విమర్శకులపై ఎదురుదాడి ప్రారంభించారు. ఆ పని పోలీసు అణచివేత రూపంలో విజయవంతంగా సాగుతున్నది గానీ, ప్రజల విశ్వాసం మరింత సన్నగిల్లుతున్నది. ఆయన మాత్రం అధికార దాహాన్ని తగ్గించుకోవటం, ధోరణిని మార్చుకోవడం చేయడంలేదు. ఆయనతోపాటు తన పార్టీ అయిన బీజేపీ మాతృసంస్థ సంఘ్ పరివార్ కూడా ఈ ఎదురుదాడిలోకి ప్రవేశించాయి. ఆ కార్యక్రమం ఏ విధంగా సాగుతున్నదో చూసి, అది ఏ మేరకు విజయవంతం కాగలదో విచారించాలి. 'సర్' పట్ల విమర్శలు, నిరసనలు నిరుటి నుంచే మొదలయ్యాయి. వాటిని పై ముగ్గురు అప్పుడు అంతగా లెక్కచేయలేదు. తమ వ్యూహం ప్రకారం ఆ దొంగ ఓట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తూ పోయి అంతటితో సంతృప్తి చెందారు. ప్రతిపక్షాలకు ప్రజల్లో కొంతకాలం నమ్మకం పోతుండటం బీజేపీకి కలిసివచ్చి, వారి నిరసనలకు అంతగా బలం చేకూరలేదు.



సర్ విషయమై ఎన్నికల సంఘం సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాల వార్తలు ఇటీవల వెల్లడి కావడం, దానిపై కాక్రోచ్‌ల రంగప్రవేశంతో అందుకు ఒకేసారి ఊపు వచ్చిం ది. ఆ వార్తలు అందరికీ దిగ్భ్రాంతికరం కావడం ఒకటైతే, నీట్ పేపర్ లీక్ ఆందోళనను పురస్కరించుకొని కాక్రోచ్‌ల పట్ల యువత, ప్రజలకు గురి కుదరటం మరొకటి అయింది. ఆ విధంగా వచ్చిన ఊపులో కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాలు కూడా భాగస్వాములై, మొత్తం మీద దేశమంతటా పెద్ద కదలికను తెచ్చాయి. దీనంతటి పర్యవసానంగా వ్యక్తిగతంగా మోదీతోపాటు ఆయన ప్రభుత్వం, అధికారపక్షం, సంఘ్ పరివార్, సుప్రీంకోర్టు సైతం ఉక్కిరిబిక్కిరి కాసాగాయి.

ఇటువంటి పరిస్థితి సాధారణ సమయాల్లో ఎదురుకావటం వేరు. వచ్చే సంవత్సరం పలు అసెంబ్లీలకు ఎన్నికలు జరగనుండగా ముందుకు రావడం వేరు. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముం దు ఇవి మధ్యంతర ఎన్నికల వంటివి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ అతి ప్రతిష్ఠాత్మకంగా మారింది. 2027 ఆరంభంలో జరుగనున్న మొదటి ఎన్నికలు అక్కడనే. ఉత్తరప్రదేశ్‌ను బీజేపీ, సంఘ్ పరివార్‌లు తమకు పెట్టని కోటగా పరిగణిస్తాయి.

పశ్చిమాన గుజరాత్, తూర్పున అస్సాం వంటిదే అది కూడా. పైగా రామమందిరం ఉన్నది అక్కడ. 80 లోక్‌సభ సీట్లతో యూపీ, 40తో బిహార్ మోదీ అధికారానికి అతి కీలకం. అటువంటిది యూపీ స్థానాలు 2024లో గణనీయంగా తగ్గి భయపెట్టాయి. 2019 నాటి 62 సీట్లు 2024లో 33కు పడిపోయాయి. దేశమంతటా కలిపి 2019లో వచ్చిన సొంత మెజారిటీ కాస్తా కోల్పోయారు. 303 స్థానాలు కాస్తా 240కి తగ్గడం వారిని భయపెట్టడం సహజం.

'సర్' పన్నాగాల వెనుక ఈ పరిణామాలన్నీ ఉన్నందువల్లనే, 2029 ఎన్నికలు వారందరికీ అత్యంత ప్రతిష్ఠాత్మకం అయ్యాయి. ఇంకా చెప్పాలంటే జీవన్మరణ సమస్య వంటిదన్నమాట. ఆ సమస్య నుంచి గట్టెక్కేందుకు తెలివిగా 'సర్' పథకాన్ని రూపొందించి అంతే తెలివిగా అమలు పరుస్తున్న సమయంలో అందుకు భంగకరం కాగల గత కొద్ది నెలల పరిణామాలను మోదీ ప్రభుత్వం, బీజేపీ, సంఘ్ పరివార్ సహించలేకపోయాయి. ఉద్యమం ఉధృతంగా సాగుతుండిన వారాల్లో తీవ్రమైన అణచివేతకు పాల్పడటం వారి ఎదురుదాడిలో మొదటి భాగమైంది.

ఉద్యమ ఉధృతి వేర్వేరు కారణాల వల్ల ప్రస్తుతం కాస్త మందగించడంతో తమ ఎదురుదాడిలో రెండవ భాగాన్ని మొదలుపెట్టారు. అది నిరసనకారులపై వ్యతిరేక ప్రచారాల రూపంలో ప్రస్తుతం సాగుతున్నది. 'కాక్రోచ్‌లు, ఇతరత్రా యువతీ యువకులను అరాచకవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ ఏజెంట్లు, వారికి విదేశాల నుంచి నిధులు అందుతున్నాయి' అని అన్నారు.

భారతదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడాన్ని సహించలేని విదేశాలు అందుకు భంగం కలిగించేందుకు ఇదంతా జరిపిస్తున్నాయని, ఇదంతా కమ్యూనిస్టులు, ముస్లిముల కుట్రగా ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలను వీరంతా నిస్సిగ్గుగా మొదలుపెట్టారు. ఈ మాటలు కిందిస్థాయి శ్రేణులతో అనిపించడం వేరు. కానీ సాక్షాత్తు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం ఈ ఎదురుదాడి సాగిస్తున్నారు. దానిని బట్టి వారెంత ఒత్తిడికి లోనవుతున్నారో గ్రహించవచ్చు. ఇది అంతటివారే మొదలుపెట్టడంతో తర్వాత స్థాయి నాయకులు, కార్యకర్తలకు ఆవేశాలు పుట్టుకొస్తున్నాయి. అందరూ మౌఖికమైన ఎదురుదాడికి పరిమితం కాకుండా, రచనలు, వీధి ప్రదర్శనలు, సభలు కూడా జరుపుతున్నారు.

ఇంతకూ వ్రతం చెడినా ఫలం దక్కుతుందా? అనేది అసలు ప్రశ్న. వ్రతమన్నది ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు, నైతికతకు కట్టుబడటం. ఇంకా చెప్పాలంటే వారు హిందూ ధర్మమని, భారతీయ సంస్కృతి అని విసుగులేకుండా చేసే వల్లింపుల ప్రకారం వ్యవహరించడం. వారు తమ అధికార పరిరక్షణ కోసం చేస్తున్న చేష్టలన్నీ వీటన్నింటికీ భంగకరమైనవే. వ్రతం చెడటమన్నది అదే. ఆ విధంగా పతనమైనా కనీసం ఫలం దక్కడమంటే వచ్చే సంవత్సరపు అసెంబ్లీల ఎన్నికలు, తర్వాత 2029లో లోక్‌సభ ఎన్నికలు గెలిచే అధికారాన్ని దక్కించుకోవడం.

ఇందులో రెండు పార్శ్వాలున్నాయి. ఒకటి ప్రభుత్వాధికారం కాగా, రెండవది ప్రజల్లో విశ్వసనీయత, గౌరవ మర్యాదలు. ఈ రెండూ ఇటీవలి పరిణామాల వల్ల దేశంలోనే గాక యావత్తు ప్రపంచంలో ప్రశ్నార్థకమయ్యాయి. అధికారం మాట ఎట్లున్నా రెండవది మాత్రం ఇక తిరిగి రాగల అవకాశం కన్పించడంలేదు. ఓటరు లిస్టుల అవకతవకలు, వాటి ఆధారంగా గెలువటాలు, ప్రశ్నించిన వారిని క్రూరంగా అణచివేయడం అందరినీ నిర్ఘాంతపరచగా, విశ్వగురువు ప్రతిష్ఠ ఒక్కసారిగా మట్టిలో కలిసిపోయింది, పాతాళానికి కుంగిపోయింది.

ఇప్పుడు ప్రచారాల ఎదురుదాడులు పరిస్థితిని మెరుగుపర్చకపోగా, మోదీ గౌరవ ప్రతిష్ఠలు, విశ్వసనీయతను మరింత దెబ్బతీస్తున్నాయి. 1975లో ఎమర్జెన్సీని విధించిన ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమర్శలకు జడిసి వెనుకడుగు వేశారుగానీ, నరేంద్రమోదీ అంతకుమించిన విమర్శలను కూడా లెక్కచేయడంలేదు. ప్రతీ ఎమర్జెన్సీ దినం రోజున మోదీ, తన పార్టీ, సంఘ్ పరివార్ ఇందిరాగాంధీ అప్రజాస్వామికత, నియంతృత్వాన్ని ఖండించడం ఒక విచిత్రం.

ఈ విధంగా మోదీ ప్రతిష్ఠ అయితే తిరిగిరాని విధంగా చారిత్రకంగానే మంటగలువగా, కనీసం రానున్న ఎన్నికలనైనా గెలువగల అవకాశాలేమిటన్నది రెండవ ప్రశ్న. అనగా ప్రతం చెడినా ఫలం దక్కడమన్నమాట. ఇప్పుడు కనిపిస్తున్న పరిస్థితుల మధ్య అది కూడా అనుమానాస్పదంగా తోస్తున్నది. అనగా, ఎదురుదాడి వ్యూహం పని చేయకపోగా ఎదురుతిరగడమన్నమాట. అట్లా భావించడమెందుకో చూడాలి. అన్నింటికన్నా ముందు చెప్పుకోవలసింది, పైన అనుకున్నట్టు మోదీ పట్ల ప్రజలు, యువతరం విశ్వసనీయత దెబ్బతినడం. తాత్కాలికంగా కాకుండా దీర్ఘకాలికమన్నట్టు. ఇది ఒక్కసారిగా జరిగితే ఇక ఆయన చేస్తున్నాననే అభివృద్ధి పగైరాలు అంతగా లెక్కలోకి రావు. హిందూత్వ, జాతీయవాదం, ముస్లిముల పేరిట జరిగే ప్రచారాల ప్రభావం గతంలో వలె ఉండదు. ఈ రెండు సూచనలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. నిరసనకారులు న్యాయబద్ధమైన డిమాండ్లు, పూర్తిగా శాంతియుత నిరసనలను తొక్కివేస్తూ ఎదురుదాడికి పాల్పడటం అందరి మనస్సులు, మేధస్సులపై చెరగని గాయాన్ని, ముద్రలను వేస్తున్నది. ఇంతకాలం మద్దతుదారులుగా ఉండిన వారు సైతం బీజేపీకి దూరమవుతుండటం ఒక ప్రమాద సూచీ. దొంగ ఓట్లతో గెలువజూసే వారిని ఎవరూ గౌరవించరు, ఆమోదించరు. యువతరం ధిక్కరించిన ఏ పాలకులూ నిలువలేరు. తమకు రకరకాల ముద్రలు వేయజూడటం యువతీ యువకులను తీవ్రంగా గాయపరుస్తున్నది. కనుక, ఎదురుదాడి అనే బీజేపీ అసమర్థపు వ్యూహం పని చేయగల అవకాశం కనిపించడంలేదు.

వోట్ జీరో.. ఫండ్స్ హీరో

దేశంలో ఉన్న 2,074 రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీల ఆర్థిక లెక్కలపై ఆ రిపోర్ట్. చదివాక ఒకటే ఫీలింగ్ వస్తుంది. ఇది పార్టీల జాబితా కాదు, ఫోస్ట్‌ల జాబితా.రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ అంటే ఎన్నికల సంఘం దగ్గర పేరు నమోదు చేసుకున్న పార్టీ. కానీ రాష్ట్ర పార్టీ హోదా గానీ, జాతీయ పార్టీ హోదా గానీ రాలేదు. ఓట్ల శాతం సరిపోక, సీట్లు రాక, లేదా రిజిస్టర్ అయ్యాక అసలు ఎన్నికల్లోనే దిగక. వీటికి సొంత గుర్తు ఉండదు. ఫ్రీ సింబల్స్ లిస్ట్‌లోంచి ఎంచుకోవాలి. ఉచిత ఓటర్ల జాబితా కాపీలు ఉండవు. దూరదర్శన్‌లో ఫ్రీ టైమ్ ఉండదు. పార్టీ ఆఫీస్‌కి సబ్సిడీ భూమి ఉండదు. ఇన్ని లేకపోయినా ఒక పవర్‌ఫుల్ బెనిఫిట్ మాత్రం ఉంది. ఆదాయపు పన్ను మినహాయింపు. కండిషన్స్ చాలా చిన్నవి. ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ వేయాలి, రూ20,000 దాటిన విరాళాల వివరాలు ఏటా ఎన్నికల సంఘానికి ఇవ్వాలి. అంతే. ఇంకా ట్విస్ట్ ఏంటంటే, రూ20,000 దాటిన విరాళమే రాలేదని చెప్పినా మినహాయింపు పోదు. ఒకసారి రిజిస్టర్ అయ్యాంటే ఆ కవచం నీ దగ్గరే ఉంటుందిభారత ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన తాజా విరాళాల నివేదికల ప్రకారం జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. రూ. 20,000 అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న విరాళాల సేకరణలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వెనుకబడిపోయింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ. 517.39 కోట్ల విరాళాలను పొందిన కాంగ్రెస్ 2025-26 నాటికి ఈ విరాళాల మొత్తం ఏకంగా 75 శాతం పడిపోయి రూ. 130.69 కోట్లకు పరిమితమైంది.దశాబ్ద కాలంలో కాంగ్రెస్ పార్టీ పొందిన విరాళాల్లో ఇది అతి తక్కువ.కాంగ్రెస్‌కు విరాళాలు ఇంత దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి వచ్చిన నిధులు గణనీయంగా తగ్గడమే. గతంలో ఈ ట్రస్ట్ నుంచి కాంగ్రెస్‌కు రూ. 216.34 కోట్ల వరకు విరాళాలు రాగా, ఈసారి అవి దాదాపు 88 శాతం పడిపోయి కేవలం రూ. 25 కోట్లకు చేరుకున్నాయి. 2025-26 నివేదికలోకాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రధాన విరాళాల్లో స్టార్ సిమెంట్స్ రూ. 5 కోట్లు , సజ్జన్ భజంకా రూ. 4 కోట్లు , ప్రేమ్ కుమార్ భజంకా రూ. 2 కోట్లు ప్రముఖంగా ఉన్నాయి.అంతకు మించిఎవరూ విరాళాలివ్వడం లేదు.అధికార భారతీయ జనతా పార్టీ తో పోలిస్తే కాంగ్రెస్ ఆదాయం చానా దూరంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బీజేపీ ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదిక ప్రకారం.. రూ. 20,000 కంటే ఎక్కువ ఉన్న విరాళాల రూపంలో ఆ పార్టీ ఏకంగా రూ. 6,074.02 కోట్లను రాబట్టింది. ఇది కాంగ్రెస్ పార్టీ సేకరించిన విరాళాల మొత్తానికి దాదాపు 12 రెట్లు . బిజెపికి చెందిన 2025-26 విరాళాల నివేదిక ఇంకా ఇసిఐ వెబ్‌సైట్‌లో విడుదల కావాల్సి ఉంది.అయితే, ఈ రూ. 20 వేల పైబడిన విరాళాల వివరాలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ మొత్తం ఆదాయాన్ని ప్రతిబింబించవు. చిన్న మొత్తాల విరాళాలు , సభ్యత్వ రుసుములు, కూపన్ల విక్రయం, బ్యాంక్ డిపాజిట్లపై వచ్చే వడ్డీల ద్వారా కాంగ్రెస్ అదనపు ఆదాయాన్ని పొందుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో కూపన్ నిధుల సేకరణ ద్వారానే కాంగ్రెస్‌కు రూ. 350 కోట్లకు పైగా సమకూరాయి. ఈసిఐ ద్వారా పూర్తి ఆడిట్ ఖాతాల నివేదిక వెలువడిన తర్వాతే రెండు ప్రధాన జాతీయ పార్టీల సమగ్ర ఆర్థిక స్థితిగతులపై పూర్తి స్పష్టత రానుంది. తెలంగాణలో 104 ఉన్నాయి. వాటిలో 78 పార్టీల ఆడిట్ రిపోర్ట్, విరాళాల రిపోర్ట్, రెండూ సీఈవో వెబ్‌సైట్‌లో లేవు. ప్రతి నాలుగు పార్టీల్లో మూడు. ఆంధ్రప్రదేశ్‌లో 65 పార్టీలు ఉంటే 45 పార్టీలకు ఒక్క పేపర్ కూడా లేదు. రెండు రాష్ట్రాలనూ కలిపితే 169 పార్టీల్లో 123 ఫోస్ట్‌లు. అంటే 72.8%. రెండు రిపోర్టులూ పక్కాగా పెట్టిన పార్టీలు తెలంగాణలో 17, ఏపీలో 14. దేశ సగటు 22.2% ఉంటే తెలంగాణ 16.3% దగ్గర ఆగిపోయింది. ఏపీ 21.5%. దేశం మొత్తం చూస్తే 2,074లో 1,330 పార్టీల లెక్కలు పబ్లిక్‌కి కనిపించవు, దాదాపు 64%. యూపీలో 530 పార్టీల్లో 304 పార్టీలది ఇదే కథ. ఉత్తరాఖండ్‌లో 26 పార్టీల్లో ఒక్కదానిది కూడా లేదు, జీరో. పుదుచ్చేరి, సిక్కిం, త్రిపుర, చండీగఢ్ కూడా అంతే.తెలంగాణలో లెక్కలు చెప్పిన 26 పార్టీల మొత్తం ఆదాయం కలిపి రూ18.98 లక్షలు. ఏపీలో 20 పార్టీల ఆదాయం రూ 70.8 లక్షలు. అదే ఏడాది గుజరాత్‌లోని 29 పార్టీలు రూ510 కోట్లు చూపించాయి. రూ1 కోటి దాటి ఆదాయం చూపిన 49 పార్టీల టాప్ లిస్ట్‌లో తెలంగాణ, ఏపీ పార్టీలు ఒక్కటి కూడా లేవు. కాబట్టి మన దగ్గర సమస్య భారీ మొత్తాలు కాదు. లెక్కలే లేకపోవడం. రిపోర్ట్ మన పార్టీలను ఏ తప్పూ చేశాయని అనలేదు, వెరిపై చేయడానికి సమాచారమే లేదని మాత్రమే చెప్పింది. ఇక్కడ లెక్కలు ఇంకా విచిత్రంగా ఉన్నాయి. ఒక పార్టీ నాకు మొత్తం రూ100 విరాళంగా వచ్చింది అని చెప్పి, అందులో రూ200 పెద్ద విరాళాలు అని చూపిస్తే మ్యాథ్స్ కూడా ఏడుస్తుంది. రిపోర్ట్‌లో ఇలాంటి 14 పార్టీలు ఉన్నాయి. అందులో రెండు తెలంగాణవి.మజ్లిస్ బచావో తహ్రీక్ ఆదాయం 0, మొత్తం విరాళాలు 0. కానీ కాంట్రిబ్యూషన్ రిపోర్ట్‌లో రూ1.29 లక్షల పెద్ద విరాళాలు ఉన్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 7 సీట్లలో పోటీ చేసి 49,423 ఓట్లు తెచ్చుకుంది. విశ్వ భారత్ పార్టీ ఆదాయం రూ900, మొత్తం విరాళాలు రూ200, పెద్ద విరాళాలు రూ 30,000. ఒక సీటులో పోటీ చేస్తే వచ్చిన ఓట్లు 55. యాభై ఐదు. ఇది టైపో కాదు.తెలంగాణ మొత్తం చూసినా అదే సీన్. రూ20,000 పైబడిన విరాళాలు రూ 84.8 లక్షలు, మొత్తం విరాళాలు రూ12.67 లక్షలు. ఏపీలో రూ 1.07 కోట్లు వర్సెస్ రూ 70.1 లక్షలు. పైగా ఖర్చు రూ 78.2 లక్షలు, ఆదాయం రూ70.8 లక్షలే. అంటే ఆడిట్ ఫైల్ ఒక కథ చెప్తోంది, కాంట్రిబ్యూషన్ రిపోర్ట్ మరో కథ చెప్తోంది. ఈ రెండు ఫైళ్లు ఒకదానితో ఒకటి మాట్లాడుకోలేదు.సరే, తెలుగు రాష్ట్రాలు చిన్న లెవల్. అసలు సినిమా గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్‌లో ఉంది..జన్ సురాజ్ పార్టీ ఈజ 2024-25లో రూ101 కోట్ల ఆదాయం చూపింది. ఖర్చు రూ9.2 కోట్లు మాత్రమే. బిహార్ 2025లో 238 సీట్లలో పోటీ చేసి 16,77,583 ఓట్లు తెచ్చుకుంది. కానీ గెలిచిన సీట్లు జీరో. తర్వాత 2026లో బాంకీపూర్ ఉపఎన్నికలో 64,151 ఓట్లతో ఒక సీటు గెలిచింది. ఆ పార్టీ విరాళాల్లో వేదాస్ వెంచర్స్ ఒక్కటే రూ85 కోట్లు 85 లావాదేవీల్లో ఇచ్చింది. ప్రశాంత్ కిషోర్ రూ10 కోట్లు 10 విరాళాల్లో ఇచ్చారని రిపోర్ట్ చెప్పింది. డబ్బు ఉంది, పోటీ ఉంది, ఓట్లు ఉన్నాయి, గ్రౌండ్ ఉంది. అక్కడ లెక్కలు పెట్టారు, ఫైల్ చేశారు, పబ్లిక్‌కి కనిపిస్తున్నాయి.ఇక తమిళగ వెట్రి కళగం సెప్టెంబర్ 2024లో రిజిస్టర్. ఈజ 2024-25లో డిక్లేర్ చేసిన ఆదాయం రూ7.57 లక్షలు. ఆ తర్వాత తమిళనాడు 2026 ఎన్నికల్లో 233 సీట్లలో పోటీ చేసి 1.72 కోట్ల ఓట్లు తెచ్చుకుంది. తమిళనాడులో 108, పుదుచ్చేరిలో 2, మొత్తం 110 సీట్లు. అంటే రూ7.57 లక్షలతో 110 సీట్లు. పక్కన న్యూ ఇండియా యునైటెడ్ పార్టీ రూ291 కోట్లతో 1,426 ఓట్లు. ఇప్పుడు చెప్పు, పొలిటికల్ పవర్ డబ్బుతో వస్తుందా, జనంతో వస్తుందా? పీఎంకే 4 సీట్లు, జన్‌సత్తా దళ్ లోక్‌తాంత్రిక్ 2 సీట్లు, ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీ రామ్) 1 లోక్‌సభ సీటు గెలిచాయి. చిన్న పార్టీలు ఓట్లతో సీట్లుగా మారగలవని ఇవే ప్రూఫ్.ఎన్నికల సంఘం బ్లైండ్ కాదు. 2025 ఆగస్టు 9న 334, సెప్టెంబర్ 18న 474, మొత్తం 808 పార్టీలు ఆరేళ్లు పోటీ చేయలేదని డీలిస్ట్ చేసింది. ఇంకో 359 పార్టీలపై ఆడిట్ ఖాతాలు ఇవ్వలేదని చర్యలు మొదలుపెట్టింది. 2022లో 537 పార్టీలను తొలగించింది. 2026 మార్చిలో రూల్ కూడా మార్చింది.

బుల్లెట్ రైలుపై పాలకుల దోబూచులాట!

శంషాబాద్- చెన్నై బుల్లెట్ ట్రైన్ అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి. భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అనుమతి మంజూరు చేయలేదని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అంతే తప్ప జాతీయ రహదారి 65కు సమాంతరంగా సూర్యాపేట మీదుగా నిర్మిస్తామని స్పష్టం చేయలేదు. రాష్ట్ర మంత్రివర్గం అలైన్మెంట్ మార్పునకు తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్టు వివిధ చానళ్లలో ప్రసారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఈ విషయమై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదు. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం రెండు రాష్ట్రాల రాజధానులను కలుపుతూ స్పీడ్ రైలు కేటాయించాలి. రెండేండ్ల క్రితం శంషాబాద్-వైజాగ్ మార్గం మీదుగా సర్వే చేశారు. కానీ అది ముందుకు సాగలేదు. ఆంధ్ర లాబీయింగ్‌తోనే ప్రాజెక్టు ఆగినట్టు తెలుస్తున్నది.

పెట్టుబడిదారుల, పెత్తందారుల కుట్రల వల్లే తెలంగాణ దశాబ్దాలపాటు నష్టపోయింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కూడా వాళ్లే ఆటంకాలు సృష్టించారు. శంషాబాద్-వైజాగ్ స్పీడ్ రైల్ విషయంలోనూ ఆంధ్రా లాబీ చక్రం తిప్పినట్టు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు హైదరాబాద్‌కు ఇదే మార్గంలో ప్రయాణిస్తాయి. లాభాల పంట పండించే ఈ మార్గం మీదుగా రైల్వే కారిడార్ ఏర్పడితే, ఆంధ్ర ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యజమానులకు లాభాలు రాకపోగా, వారి వాహనాలు షెడ్డుకు పోవాల్సిందే. బుల్లెట్ ట్రైన్ ఆగమనాన్ని కూడా ఇవే శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఉద్యమకారులు, బుద్ధిజీవులు ఎలుగెత్తి చాటాల్సి ఉన్నది. జాతీయ రహదారి 65 వెంట ఉన్న సూర్యాపేట పట్టణం ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం 1965 ప్రకారం జనాభా, ఆదాయవనరుల ఆధారంగా మున్సిపాలిటీగా ఏర్పడింది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు జరిగి ఒకటిన్నర శతాబ్దం దాటినా సూర్యాపేటకు రైలు మార్గం లేదు. అనేకమార్లు వివిధ మార్గాల్లో సర్వేలు జరిగినా బడ్జెట్ కేటాయించలేదు, రైల్వే స్టేషన్ రాలేదు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు వాణిజ్య వ్యాపార కేంద్రం విజయవాడకు మధ్యలో ఉన్న అతిపెద్ద ప్రాంతం సూర్యాపేట. నాటి జాతీయ రహదారి-9పై పేరెన్నికగన్న ప్రాంతం సూర్యాపేట. కేంద్రం ప్రతిపాదించి ఆమోదించిన అలైన్మెంట్‌ను మారుస్తూ రాష్ట్ర క్యాబినెట్ బుల్లెట్ రైలు రాకుండా అడ్డుపడుతున్నది. తెలంగాణ అభివృద్ధిని మరోమారు అడ్డుకుని ఆంధ్ర రాష్ట్రానికి లాభం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే అనుమానం కలుగుతున్నది.



హైదరాబాద్‌లో మొదటి రైల్వే స్టేషన్ 1874 అక్టోబర్ 9న ప్రారంభమైంది. మైసూరు పాలకుల వల్ల ఎదురైన సవాళ్లను ఎదుర్కోవడానికి, భాగ్యనగరాన్ని సైనిక స్థావరంగా మార్చడానికి, బొంబాయి, మద్రాస్ రైల్వే మార్గాలతో అనుసంధానించే లక్ష్యంతో స్టేషన్‌ను ప్రతిపాదించారు. 1856లో లార్డ్ డల్హౌసీ చేసిన ఈ ప్రతిపాదనకు నిజాం ప్రభుత్వం అంగీకరించింది.

1873లో ప్రజల వాటాలతో ఏర్పాటు చేసిన ట్రస్టులో నిజాం ప్రభుత్వం 5 లక్షల పౌండ్లను పెట్టుబడిగా పెట్టింది. బెంగాల్‌కు చెందిన రైల్వే ఇంజినీర్ మీడీ ఆధ్వర్యంలో వాడి-హైదరాబాద్ మధ్య రూ. 2 కోట్ల వ్యయంతో 110 మైళ్ల బ్రాడ్ గేజ్ మార్గం నిర్మాణం జరిగింది. 1874 నుంచి 1878 వరకు గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ సంస్థ ఈ మార్గాన్ని నిర్వహించింది. 1930 ఏప్రిల్ 1న నిజాం ప్రభుత్వం ఈ మార్గాన్ని తన ఆధీనంలోకి తీసుకున్నది. వచ్చిన నష్టాలను పూడ్చుకోవడానికి, రైల్వే మార్గాలను 1924 ఫిబ్రవరి 1న వరంగల్ వరకు, 1928 నవంబర్ 15న బలార్షా వరకు పొడిగించారు. 1966 అక్టోబర్ 2న దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటైంది. హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమై 78 ఏండ్లు గడుస్తున్నది. కానీ, హైదరాబాద్‌కు అత్యంత సమీపంగా ఉన్న జాతీయ రహదారి అప్పుడు 9. ఇప్పుడు 65కు రైలు మార్గం లేకపోవడం విచారకరం.

బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చడం అంటే అభివృద్ధిలో జాతీయ రహదారి 65కు స్థానం లేకుండా చేయడమే. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత విధానాలు అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమైనవి. వంద కిలోమీటర్ల దూరం తగ్గుతుందనే సాకు చూపి, అధిక జనాభా కలిగిన ప్రాంతాల/ పట్టణాల నుంచి ప్రజలను రవాణా సౌకర్యానికి దూరం చేయడమే. ప్రయాణికుల రద్దీ, ఆర్థిక నిర్వహణ, ప్రాంతాల అనుసంధానంపై రైలు మార్గం విజయం ఆధారపడి ఉంటుంది. అమరావతి -- హైదరాబాద్‌ను కలిపే మార్గాన్ని ఉపేక్షించడం వెనుక ఆంధ్ర ప్రైవేట్ బస్ సర్వీసుల యజమానుల ఒత్తిడికి తలొగ్గడం సరికాదు. కొందరి లాభాపేక్ష కోసం నిబంధనలను తుంగలో తొక్కడం విడ్డూరం. జాతీయ రహదారి 65పై హైదరాబాద్-సూర్యాపేట మధ్య రోజువారీ ప్రయాణికుల సంఖ్య ఆరు లక్షలు. అంటే ఈ దారి ఎప్పుడూ అత్యంత రద్దీగా ఉంటుంది. అందువల్ల యాక్సిడెంట్లు ఎక్కువ అవుతున్నాయి. కాలుష్యం విపరీతంగా పెరుగుతున్నది. పండుగలు కాలంలో టోల్‌గేట్స్ దగ్గర గంటల కొద్దీ రద్దీ తప్పడం లేదు. ప్రయాణ సమయం వృధా అవుతున్నది. విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో, వ్యాపార, వాణిజ్య సంఘాలకు అత్యంత ప్రయోజనకరమైనది స్పీడ్ రైలు. శంషాబాద్- చెన్నై- సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ రూట్ అలైన్మెంటును మార్చడం అంటే ప్రజల ఆకాంక్షలను బలి చేయడమే. వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏర్పాటయ్యే రైలు కారిడార్లకు ప్రతిఫలం రావాలన్నా, ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం నుంచే ఏర్పాటు జరగాల్సి ఉన్నది.

కేంద్రం అలైన్మెంట్ ప్రకటించిన శంషాబాద్-చెన్నై బుల్లెట్ రైలు మార్గాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ రెండు నెలలుగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరుగుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాల అందించారు. సూర్యాపేట పట్టణ బంద్ పాటించారు.

వివిధ కుల, వృత్తి, వ్యాపార, వాణిజ్య, విద్యార్థి, యువజన, కార్మిక, ఉపాధ్యాయ, మహిళా సంఘాలు 66 రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరికివారు ప్రజలతో దోబూచులాడటం సరికాదు. త్వరలోనే శాసనమండలి ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత జరగబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలపై కూడా ఈ ఉద్యమ ప్రభావం కచ్చితంగా ఉంటుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ ఆర్ దంపతుల ప్రత్యేక పూజలు

-- సీఎం ఆయురారోగ్యాలు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ నాయకుల ప్రార్థనలు

హబ్సిగూడ, నవంబర్ 9 (మన మీ వార్త):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హబ్సిగూడలోని ఎన్‌జీఆర్‌ఐ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసేలా ముఖ్యమంత్రికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకన్న, అర్చకులు రవిశర్మ, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, షాగా శ్రీధర్, కాప్రా డివిజన్ నాయకుడు తన్నీరు శ్రీహరి, నెమలి అనిల్, ముత్యాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట నవంబర్ 9(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి విజయాన్ని సాధించిన రష్యన్ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేసి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అక్టోబర్ విప్లవ 109వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంగడి సెంటర్‌లోని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, 1917లో రష్యాలో విజయవంతమైన అక్టోబర్ మహా విప్లవం ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తికి గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు. పెట్టుబడిదారీ,



భూస్వామ్య దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా మార్క్సిజాన్ని సరైన రీతిలో అన్వయించి సోషలిస్టు విప్లవాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ విప్లవం ప్రపంచవ్యాప్తంగా సమసమాజ స్థాపనకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు.సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానాల దోపిడీకి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలకు నేటికీ అక్టోబర్ విప్లవం దిక్సూచిగా నిలుస్తోందని అన్నారు. నిరంకుశ పాలన, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.
అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చూపిన బాటలో అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. చీలిపోయిన కమ్యూనిస్టు, సామాజిక శక్తులను ఐక్యం చేసేందుకు ఎంసిపిఐ(యు) నిరంతరం కృషి చేస్తుందని పెద్దారపు రమేష్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఎల్లబోయిన రాజు, డివిజన్ నాయకులు జన్ను రమేష్, అనుమల రమేష్, నాగెల్లి భాస్కర్, పకిడే చందర్ రావు, గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, గణిపాక బిందు, కళ్లేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు.. యాదవ సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

- గాంధీనగర్‌లోనూ సదర్ వేడుకలకు హాజరై యాదవులకు దీపావళి, సదర్ పండుగ శుభాకాంక్షలు

రామంతాపూర్, నవంబర్ 9 (మన మీ వార్త):

ం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రామంతాపూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ పాల్గొని సదర్ సంబరాలను తిలకించారు. యాదవ సోదరులతో కలిసి పండుగ వేడుకల్లో పాలుపంచుకున్నారు.అదేవిధంగా రామంతాపూర్‌లోని గాంధీనగర్‌లో బబ్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు కూడా మహమ్మద్ రఫీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సోదరులను ఆత్మీయంగా పలకరించి దీపావళి, సదర్ పండుగ శుభాకాంక్షలు







తెలియజేశారు.యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. సదర్ వేడుకల్లో భాగంగా యాదవ సోదరులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను జరుపుకున్నారు.
కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల పండుగలు, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో ఆత్మీయ సంబంధాలను కొనసాగించడం మహమ్మద్ రఫీక్ ప్రత్యేకతగా నిలుస్తోందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

చిలుకానగర్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



- కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

-- ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోంది: రాజేష్ ముదిరాజ్

చిలుకానగర్, నవంబర్ 9 (మన మీ వార్త):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని చిలుకానగర్ చౌరస్తాలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, డివిజన్ ఇంచార్జి జలీల్ పాషా హాజరయ్యారు. వారు కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల





ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.రేవంత్ రెడ్డి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజల ఆకాంక్ష నెరవేరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 56 దరఖాస్తులు అందగా, అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 22, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 8, డీఆర్డీఏకు 4, గృహ నిర్మాణ శాఖకు 3, ఎంజీఎంకు 3 దరఖాస్తులు రాగా వివిధ శాఖలకు బంధించిన 16 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున అధికారులు ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.
ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ ప్రజావాణి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్ డియార్వో విజయలక్ష్మి జడ్పీ సీఈఓ వసంత మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో రాహుల్ రావు ప్రత్యేక పూజలు

- చార్మినార్ సమీపంలోని ప్రసిద్ధ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి దర్శనం చేసుకున్న రాహుల్ రావు.. తోడుగా హైదరాబాద్ యువ నాయకుడు రంజిత్ సింగ్



హైదరాబాద్, నవంబర్ 9 (మనం వార్త):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) బావమరిది రాహుల్ రావు హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో కొలువుదీరిన ప్రసిద్ధ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ ఆలయ సందర్శన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన యువ నాయకుడు రంజిత్ సింగ్ రాహుల్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఇరువురూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. సమాజం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో అభివృద్ధి, ఆనందం వెల్లివిరియాలని భాగ్యలక్ష్మి అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తి భావంతో సాగిన ఈ సందర్శనలో సమాజ శ్రేయస్సు, ప్రజల సంక్షేమం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ



మొగుళ్ళపల్లి,(మీవార్త ప్రతినిధిమనోజ్)నవంబర్9:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్స్ , పండ్లు పంపిణీచేశారు అనంతరం మొగుళ్ళపల్లి సాంబమూర్తి దేవాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు నూట ఒక్క టెంకాయలను కొట్టి వారి వీరాభిమానాన్ని చాటారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి లో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు ఆశాజ్యోతి గా ఆపద వస్తే నేనున్నానని 108 వాహనం కన్నా ముందుండే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిండు నూరేళ్లు జీవించి నిరుపేదలైన ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని రానున్న రోజుల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్నాను రెండోసారి తెలంగాణ క్యాబినెట్లో మంత్రి పదవి తప్పకుండా వస్తుందని ఈ పుట్టినరోజు సందర్భంగా ప్రజల దీవెనలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఉంటుందన్నారు భూపాలపల్లి లో గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే సుమారు మూడు సంవత్సరాల నుండి రోజుకు 18 గంటలు పని చేస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు రానున్న రోజుల్లో ఏ ఎలక్షన్ అయినా కాంగ్రెస్ పార్టీ విజయమని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ జన్మ దిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి సర్పంచులు ఉప సర్పంచ్లు ముఖ్య కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57 సంవత్సరాల పుట్టినరోజు వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ

మొగుళ్ళపల్లి,(మీవార్త ప్రతినిధిమనోజ్)నవంబర్9:



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారంగా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణములో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ , పండ్ల పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులకు , మండల నాయకులకు రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను . అలాగే రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించి ప్రజాక్షేత్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు నీకు కల్పించాలని ఇక మీరు ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ భగవంతుని కోరుకుంటూ గత పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నిండుగా ముంచి తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పట్టించి అప్పుల పాలు చేసి ప్రజలను ఇబ్బంది చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి గత మూడు సంవత్సరాలు గడుస్తున్న లో బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సరిచేస్తూ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు రానున్న రోజుల్లో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ జన్మ దిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సర్పంచులు మరియు ఉప సర్పంచ్లు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు





మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి నవంబర్ 09

హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ ఎక్లేషియా మినిస్ట్రీస్ గాస్పల్ చర్చిలో నిన్న ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు 29వ వార్డు కౌన్సిలర్ బోరగాల మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ముందుగా పాస్టర్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కాజీపేట శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారు అనుక్షణం రాష్ట్ర అభివృద్ధి కొరకు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని కొనియాడారు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు బండారి సదానందం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, 9వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, సామాజికవేత్త వేల్పుల రత్నం ,చర్చి నిర్వాహకులు మరియు బిలీవర్స్ పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు.

బల్దియా లో ప్రజావాణి కార్యక్రమం....

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ప్రజల నుండి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్, వింగ్ అధికారులు ....

వివిధ విభాగాలకు చెందిన 34 విజ్ఞప్తుల స్వీకరణ.....
+జెవీజ 09 నవంబర్ 2026:
సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్)



కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఇంచార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం అధికారులకు అందజేశారు.
ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా:
1.టౌన్ ప్లానింగ్...14
2.ఇంజనీరింగ్...11
3.హెల్త్ ఉ శానిటేషన్...05
4.నీటి సరఫరా....03
5.. రేవిన్యూ విభాగం...01

మొత్తం = 34

ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సెక్రటరీ అనిల్ బాబు, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరోగ్యాధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు.

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి నవంబర్ 09



నిన్న జగన్నాధ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరంలో భాగంగా ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అయినా గుండాల భాగ్యలక్ష్మి మధు వారి ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలను సమర్పించి సంబరాలు నిర్వహించి టపాకాసులు కాల్చడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెపల్లి భాగ్యలక్ష్మి మల్లయ్య, మాజీ ఉపసర్పంచులు, ఆరెపల్లి సమ్మయ్య ఆరెపల్లి రాములు, వార్డు సభ్యులు ఆరెపల్లి సమ్మయ్య, పెండ్యాల కుమారస్వామి, ఆరెపల్లి చిరంజీవి, పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల శామ్యూల్, పంజాల చేటరి, పంజాల సమ్మయ్య అడ్వకేట్, పంజాల స్వామి, పంజాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పంజాల అజయ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ యువజన నాయకులు పెండ్యాల రాజేష్, పంజాల వెంకటేష్, గూటం శ్రీనివాస్ రెడ్డి, బొంత అనిల్, ఎస్ డి ఫాజల్, ఆరెపల్లి రాజు, మాటూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి చిలుకానగర్‌లో నూతన డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లకు ప్రతిపాదనలు

-- కాలనీల సమస్యలపై సమీక్ష.. అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలు

చిలుకా నగర్, నవంబర్ 9 (మన మీ వార్త):

ఉమ్మల్ నియోజకవర్గంలోని ఉమ్మడి చిలుకానగర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి నూతన పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు.
జలమండలి కార్యాలయంలో జీఎం సంతోష్, డీజీఎంలు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిలుకానగర్, బీరప్పగడ్డ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఎమ్మెల్యేకు అందజేశారు. చిలుకానగర్‌లో మార్కండేయ ఆలయం ఎదురుగా, కుమ్మరికుంట, నవోదయ సమాజ భవనం సమీపంలో, మల్లికార్జున్ నగర్ ప్రధాన కాలువ





అనుసంధాన ప్రాంతంలో, పీర్ల కొట్టం నుంచి ప్రధాన కాలువ వరకు, మర్రిచెట్టు ప్రాంతం, మహిళా భవనం వెనుక వీధిలో డ్రైనేజీ పైపులైన్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా బీరప్పగడ్డ పరిధిలోని కళ్యాణపురి చెన్నయ్య వీధి, విశాతత్ ఎన్‌క్లేవ్, రాఘవేందర్ నగర్, కళ్యాణపురి మర్రిచెట్టు ప్రాంతం, బాలాజీ ఎన్‌క్లేవ్ రమణన్న వీధి, శ్రీనగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారంతో పాటు తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, జల్లి మోహన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామాంజనేయులు, ఎం.డి. షఫీ, అబ్బు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

యం.డి.ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు

- లక్ష్మీపూజలో పాల్గొన్న ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్

పటాన్‌చెరు నవంబర్ 09 మీ వార్త ప్రతినిధి :

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని యం.డి.ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో లక్ష్మీపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, యం.డి.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు





కలగాలని ప్రార్థించారు.
అనంతరం మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశ, ఆనందం, ప్రేమ, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పాటు తగిన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా దీపావళి వేడుకలను జరుపుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

హనుమకొండ ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్
జిల్లా, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 అర్జీలు
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అందిన అర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 6 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 అర్జీలు (మొత్తం అర్జీలు84)అందాయి.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన అర్జీల ను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దన్నారు.
ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా. అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందించాలి,

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

-జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు, సోమవారం సాయంత్రం మహబూబాబాద్ పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన పెన్షన్ల చేయూత పథకాన్ని నిజమైన అర్హులైన వారికి అందించేందుకు వెరిఫికేషన్ నిమిత్తం జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని పారదర్శకంగా పూర్తిగా సర్టిఫికెట్లను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు,
కలెక్టర్ వెంట అడిషనల్ డిఆర్డిఓ మల్లీశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘుపతి రెడ్డి.
తదితరులు పాల్గొన్నారు.

అమ్రాద్ లో అగ్నిప్రమాదం.. స్పందించిన అగ్నిమాపక శాఖ

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 09, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



అగ్నిప్రమాదంలో గడ్డివాముకు నిప్పంటుకోగా సకాలంలో స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అర్పివేశారు. ఈ ఘటన మాక్లూర్? మండలం అమ్రాద్ లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.

నిప్పురవ్వలు పడడంతో..

అగ్ని మాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మాక్లూర్ మండలంలోని అమ్రాద్ గ్రామంలో ఆదివారం రాత్రి గడ్డివాముపై నిప్పురవ్వలు పడ్డాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించాయి. వెంటనే స్థానికులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయడంతో శాఖ సిబ్బంది స్పందించారు. సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. రూ.5లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు సుకేష్ తెలిపారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్ ఆధ్వర్యంలో లీడింగ్ ఫైర్‌ఫైటర్ ఏసురత్నం, ఫైర్ ఫైటర్లు ప్రశాంత్, ఆనంద్, సాయిలు, శీను పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టుకు కోచ్ గా మీసాల ప్రశాంత్

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 09, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. దీంట్లో భాగంగా తెలంగాణ మహిళా కబడ్డీ జట్టుకు ముగ్గురితో కూడిన సెలెక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ జట్టు కోచ్ మీసాల ప్రశాంత్ రాష్ట్ర కబడ్డీ జట్టు కోచ్ గా నియమితులయ్యారు.తెలంగాణ వార్తలు

శిక్షకుడిగా మీసాల ప్రశాంత్ ..

ఈ ఎంపిక కమిటీలో అంతర్జాతీయ కబడ్డీ జట్టు అర్జున అవార్డు గ్రహీత నీతా దాడివే, ఇండియన్ రైల్వే జట్టు శిక్షకురాలు మంగళ దేశాయి, జిల్లా కబడ్డీ కోచ్ గా విధులు నిర్వహిస్తున్న మీసాల ప్రశాంత్ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కబడ్డీ క్రీడాకారులకు ఎంపికలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన 30మంది క్రీడాకారుల ఎంపిక చేసే బాధ్యత ఈ కమిటీదే. ఈ సందర్భంగా మూడు ఫేస్ లుగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మొదటి శిక్షణ శిబిరం పూర్తి చేసుకుని వచ్చిన ప్రశాంత్ ను జిల్లా కబడ్డీ సంఘం అభినందించింది. ఈ నియామకం పట్ల జిల్లా యువజన క్రీడా అధికారి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంధ్యాల లింగయ్య, సురేందర్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్: మీ వార్త ప్రతినిధి నవంబర్ (10):



మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఘన స్వాగతం పలికారు.
నేడు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు మంత్రి వివేక్ వెంకటస్వామి విచ్చేసిన సందర్భంగా ఆవుల రాజిరెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

అంగన్వాడీ ఉద్యోగాల నియామకాలు - అర్హులైన మరియు అనర్హులైన అభ్యర్థుల జాబితాల ప్రదర్శన - అభ్యంతరాల స్వీకరణకు అవకాశం

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మహబూబాబాద్ జిల్లాలో అంగన్వాడీ టీచర్లు మరియు అంగన్వాడీ హెల్పర్ల నియామకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో అర్హులైన మరియు అనర్హులైన అభ్యర్థుల ప్రాథమిక జాబితాలను గ్రామీణ ప్రాంతాలలో సంబంధిత గ్రామ పంచాయతీలో మరియు పట్టణ ప్రాంతాలలో సంబంధిత మున్నిపాలిటీలో తేది.09.11.2026 నుండి 13.11.2026 వరకు ప్రదర్శించడం జరిగింది.

సదరు జాబితాలలో తమ పేర్లు లేదా అర్హతలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు, తమ అభ్యంతరాలను తగిన ఆధార పత్రాలతో జత చేసి సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలలో సమర్పించవలసిందిగా తెలిపారు.

కావున, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత గడువు తేది.13.11.2026లోపు తమ అభ్యంతరాలను సంబంధిత ఐసీడీఎస్ కార్యాలయాలలో సమర్పించవలసిందిగా ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి శిరీష, నేడు ఒక ప్రకటన లో తెలిపారు.

గమనిక:నిర్దేశిత గడువు తేది. 13.11.2026 లోపు అభ్యంతరాలను సంబంధిత ఐసీడీఎస్ కార్యాలయాలలో సమర్పించని అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మంచే బాలరాజు కుటుంబానికి ఆటో యూనియన్ ఆర్థిక సహాయం



ఖానాపురం నవంబర్ 9(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

తమతో కలిసి ఆటో నడిపిన సహచరుడు మంచే బాలరాజు మరణించడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ ఆజాద్ ఆటో యూనియన్ సభ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా బాలరాజు కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.సహచర ఆటో డ్రైవర్ మరణవార్తను జీర్ణించుకోలేకపోయిన యూనియన్ సభ్యులు, ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉండాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించడం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ఆజాద్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎస్.కె. అమిరోద్దీన్, ఉపాధ్యక్షుడు బానోతు శ్రీను నాయక్, భూక్య నాగేష్, గొడుగు నాగరాజ్, కండికొండ రాంబాబు, బీసు రాంబాబు, అజ్మీరా గణేష్, బోడ రవి, కీమా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

- అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మన మీ వార్త నవంబర్ 09 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=)-2026లో భాగంగా గైర్హాజరు (ూఎంవఱ్), వలస వెళ్లిన (ూష్ట్రఅట్వన), మరణించిన (ణమ్ఘన), డూప్లికేట్ (ణబజూశ్రీఅఫ్ఘ్వ)గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత దీూాకు సమర్పించాలన్నారు. గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్‌గా గుర్తించినప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధం-దీ (ూఅఅవఞబతీవ-దీ) ప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత జు=ూ/ూజు=ూ/దీూాకు స్వయంగా (లేదా) కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు.

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇంటిలో దీపావళి సంబరాలు

ఖానాపురం (మల్లేష్ మీవార్త ప్రతినిధి) :



పేదవారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాగంపేట గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఖానాపురం మండలం రాగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ కార్యక్రమంలో భాగంగా రాగంపేట గ్రామానికి చెందిన కుందన పెళ్లి సంపత్ ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీపావళి టపాసులు కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, ఉప సర్పంచ్ మీసం రాని రవీందర్, మొదటి వార్డు సభ్యురాలు పూజల సుజాత వెంకట్రాజ్యం, రెండవ వార్డు సభ్యురాలు నాలం చంద్రకళ యాకయ్య, మూడవ వార్డు సభ్యురాలు ఏపూరి శోభారాణి సంపత్, మండల నాయకులు దుగ్యాల రాజేశ్వరరావు, వాంకుడోత్ భాస్కర్, గొడిశాల మొగిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు.

అలీసాగర్ లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 09, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ సాయిచైతన్య క్షుణ్ణంగా పరిశీలించారు.మ్యాప్‌లు చూడండి

నీటి విస్తీర్ణం, నీటి లోతు.. సామర్థ్యం..

ఈ సందర్భంగా అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణకు అనువైన నీటి విస్తీర్ణం, నీటి లోతు, నీటి సామర్థ్యం, పోటీలు నిర్వహించే ప్రాంతాన్ని సీపీ పరిశీలించారు. క్రీడాకారులకు అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలను సమగ్రంగా తనిఖీ చేశారు. అదేవిధంగా పోటీల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న బోట్లు, వాటి పనితీరు, బోట్లను నీటిలోకి దించే ప్రదేశాలు, బోట్లు నిలిపి ఉంచే స్థలాలు, క్రీడాకారులు బోట్ల వద్దకు చేరుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోటీల సమయంలో బోట్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

భద్రతకు అత్యంత ప్రాధాన్యత..

ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట్ల భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేందుకు రెస్క్యూ బోట్లు, లైఫ్ జాకెట్లు, లైఫ్ గార్డులు, ఈతగాళ్లు, అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే పోటీల నిర్వహణ ప్రదేశంలో క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక సిబ్బంది, అధికారుల రాకపోకలకు అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు, ప్రేక్షకుల భద్రత, వాహనాల పార్కింగ్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహణ..

ఐదో తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా , ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ శ్రీ విజయబాబు, రుద్రూర్ సీఐ శ్రీకృష్ణ, బోధన్ ఎస్?హెచ్?వో వెంకటనారాయణ, ఎడపల్లి రమ, స్పోర్ట్స్ విభాగానికి సంబంధించినటువంటి సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట పురాతన రామాలయానికి బోరుబావి ఏర్పాటు చేసిన ప్రముఖ సంఘసేవకులు పబ్బ మహేష్ గుప్తా

శివంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (10):





గ్రామంలోని పురాతన రామాలయానికి వచ్చే భక్తులకు,అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రముఖ సంఘసేవకులు, తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ముందుకొచ్చారు.అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి,వారి కోరికను నెరవేర్చేందుకు సోమవారం రామాలయ ప్రాంగణంలో బోరుబావి తవ్వించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ స్వాములు మాట్లాడుతూ, భక్తుల ఇబ్బందులను గుర్తించి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ముందుకొచ్చిన పబ్బ మహేష్ గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు ముయడ్డి ముత్యాలు, కామలయ్యగారి మల్లేశ్వరి, నర్సింలు,మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచగౌడ్,ముయడ్డి సింహం,వంజరి కొండల్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, గ్రామ పెద్దలు బాసంపల్లి రామాగౌడ్,దొడ్ల అశోక్, వంజరి గౌరీశంకర్,పైనం యాదగిరి,వర్రే శ్రీనివాస్ యాదవ్,ఎర్రబోయిన బలరాం,లస్కర్ నర్సింలు, రాజపేట నర్సింలు, బిచ్కుందు నారాయణ, గొట్టుముక్కల వెంకటేష్, కల్లూరి రాజు,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఓల్డ్ ఎం.ఐ.జి. బాధితు వినతి

- అర్హులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గాంధీ



పటాన్ చేరు నవంబర్ 09 మీ వార్త ప్రతినిధి :

సుమారు 40 ఏళ్లుగా ఓల్డ్ ఎం.ఐ.జి. ప్రాంతంలో నివాసం ఉంటూ రైల్వే విస్తరణ పనుల కారణంగా గుడిసెలు కోల్పోతున్న పేద కుటుంబాలకు అండగా ఉంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు. అర్హులైన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు కేటాయించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశాయి. దశాబ్దాలుగా అక్కడే నివాసం ఉంటున్న పేద కుటుంబాలు రైల్వే విస్తరణ పనులతో గుడిసెలు కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని వివరించాయి. ఆర్థికంగా వెనుకబడిన బాధితులకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించడంతో పాటు, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.బాధితుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ.. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన రైతు

లక్ష్మన్ చందా, నవంబర్9(మీ వార్త):



లక్ష్మణ్ చందా మండలంలోని పార్ పెల్లి గ్రామానికి చెందిన పుట్టి గంగాధర్ తండ్రి పేరు నరసయ్య, వయసు :50 సంవత్సరాలు, కులము :రెడ్డిక, వృత్తి: వ్యవసాయం అనే వ్యక్తి గత కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది తేదీ 07.11.2026 రోజున మధ్యాహ్నం సమయం 12 గంటల సమయంలో తన ఇంటిలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి వాంతులు చేసుకొంగ తన యొక్క పెద్ద కొడుకు గమనించి వెంటనే నిర్మల్ లోని తిరుమల నర్సింగ్ హోమ్ కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది . చికిత్స పొందుతూ పుట్టి గంగాధర్ నిన్నటి రోజు సాయంత్రం 6 గంటలకు మరణించినాడు. మృతునికి ఇద్దరు కొడుకులు మృతుని యొక్క భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోద్ చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

పెద్దాపూర్ శివారులో భూ సమగ్ర రీసర్వే ప్రారంభం



కాసిపేట, నవంబర్ 9:(మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమగ్ర రీసర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించి రీసర్వే పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, తహసీల్దార్ సునీల్ కుమార్, దేవాపూర్ సర్పంచ్ సిడాం రాందాస్, గట్రావుపల్లి సర్పంచ్ ఆత్రం గంగుబాయి, సోనాపూర్ సర్పంచ్ అర్క మహేందర్, వెంకటాపూర్ పెంద్రం శంకర్ సర్పంచ్ రొట్టెపల్లి డీటీ అంజయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి రత్నం ప్రదీప్, సర్వేయర్లు వసంతరావు, సుధాకర్, హనుమంతు, జీపీఓ సాగర్, వార్డు సభ్యుడు మహేష్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల సన్మానం

కాసిపేట,నవంబర్ 9: (మన మీ వార్త మండల ప్రతినిధి)



సోమగూడెం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్. శ్రావణ్ కుమార్‌ను సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి జాడి పోశం, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు దాడి గట్టయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ, భోగి సత్తయ్య పాల్గొన్నారు.

కాసిపేట 1వ వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి

కాసిపేట, నవంబర్ 9:(మన మీ వార్త మండల ప్రతినిధి)



గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు సోదారి సురేష్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.వార్డులో రహదారుల సమస్యను పరిష్కరించి అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మించాలని, మురుగు కాలువల్లో పూడిక తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని కోరారు. మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయకపోవడంతో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే పైపులైన్ వేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన యువజన నాయకుడు గంగాధరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జీవన్ జ్యోతి బీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా

కాసిపేట, నవంబర్ 9:(మన మీ వార్త మండల ప్రతినిధి)



ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా కోనూరు గ్రామానికి చెందిన పాత పద్మ కుటుంబానికి రూ.2 లక్షల బీమా పరిహారం అందింది. పాత పద్మ మరణానంతరం నామినీ పాత చంద్ర మోగిలికి బీమా క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు.

కొండాపూర్ యాపా తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జగదీష్, సీసీ శారద, వీఓఏ శ్రీనివాస్, విడ్స్-సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రాజ్‌కుమార్, తిరుపతి ఆధ్వర్యంలో బీమా పరిహారం అందజేశారు. అనంతరం నామినీ పాత చంద్ర మోగిలి భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం బీమా మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జగదీష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాలలో నమోదు చేసుకొని కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని సూచించారు. తక్కువ ప్రీమియంతో రూ.2 లక్షల బీమా భరోసా కల్పించే పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

నర్సాపూర్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

-630 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు.. 412 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ మీ వార్త ప్రతినిధి నవంబర్ (10):

నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.
ముందుగా నర్సాపూర్ మండలం రామచంద్రాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య ఆరోగ్య శిబిరాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.అనంతరం తుల్జారాంపేట గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు.తదుపరి నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో





రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 630 మంది నిరుపేద లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే 412 మంది లబ్ధిదారులకు రూ.4,12,47,792 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి రాజు యాదవ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌకూర్ భారత్ నగర్‌లో రిటైనింగ్ వాల్, మెట్ల నిర్మాణానికి ముందడుగు

యాప్రాల్, నవంబర్ 9: (వార్త ప్రతినిధి)

కౌకూర్ భారత్ నగర్‌లోని హనుమాన్ టెంపుల్ స్ట్రీట్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాల్ మరియు ప్రతిపాదిత మెట్ల నిర్మాణ సమస్య పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది.

మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. మా విజ్ఞప్తి మేరకు 19 జూన్ 2026న మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఈ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు.

వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ప్రతిపాదిత పనులకు సంబంధించి అవసరమైన కొలతలు తీసుకున్నారు. ప్రస్తుతం పనులకు



సంబంధించిన అంచనాల (ఎస్టిమేషన్స్) తయారీ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతరం సంబంధిత అధికారులతో సంప్రదిస్తూ ఫాలోఅప్ చేస్తున్నామని, పనులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మాధవరావు, ఉమ దేవి, హరి బాబు, జగన్నాథం, లక్ష్మి, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని తమ సమస్యలను అధికారులకు వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లలో ఘనంగా దీపావళి సంబరాలు!

- లబ్ధిదారుల ఇళ్లలో మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్ ఆత్మీయ విందు

- సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

పటాన్‌చెరు, నవంబర్ 09, మీ వార్త ప్రతినిధి:

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను జరుపుకునేందుకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు.





వారితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయ విందులో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు, కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.దీపావళి పండుగతో పాటు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఒకే వేదికపై జరగడంతో చిన్నకంజర్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

చట్టాన్ని ధిక్కరిస్తున్న శివాజీ బీడీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..

- బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పనిదినములు కల్పించాలి..

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజన్న

నిర్మల్ జిల్లా, నవంబర్ 9(మీ వార్త)

బీడీ కార్మికులకు పనిదినాలు కల్పించకుండా నాణ్యమైన తునికాకు సరఫరా చేయకుండా బీడీ కార్మికులను దోపిడికి గురి చేస్తున్న,శివాజీ బీడీ యాజమాన్యంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం రోజున తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున కార్మికులు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాజన్న మాట్లాడుతూ...

శివాజీ బీడీ యాజమాన్యం నిర్మల్ జిల్లాలో దాదాపు 21 సెంటర్లు 400 బ్రాంచీలను విస్తరించి ఒక్కొక్క బ్రాంచ్ లో 40 నుండి 50 మంది కార్మికుల చొప్పున 20,000 మంది కి పని కల్పిస్తున్నారని, దాదాపు రెండు సంవత్సరాల నుండి కార్మికులకు నాసిరకం తునికాకు సరఫరా చేస్తూ,కార్మికులకు నాణ్యమైన బీడీలు తీసుకురావాలని ఒత్తిడి తెస్తూ,
యాజమాన్య దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని, యదేచ్ఛగా కార్మికుల వేతనాలను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. రెండు సంవత్సరాల నుండి నాణ్యమైన తునికాకు ఇవ్వకుండా నాసిరకం ఆకు సరఫరా చేస్తూ కార్మికులే తమ వేతనాల నుండి తునికాకు కొనుగోలు చేసి కంపెనీకి భర్తీ చేస్తున్నారని, ఒక్కో కార్మికురాలు 150 నుండి 300 రూపాయల వరకు డబ్బులను నష్టపోతున్నారని, తిరిగి యాజమాన్యం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలకు 8 రోజుల పని కల్పిస్తూ సగం రోజు, అంటే 500 బీడీలకు మాత్రమే పని ఇస్తున్నారని దీనివలన కార్మికులు సర్వీస్ నష్టపోతున్నారని, పదవి విరమణ చేసే సమయానికి వారికి హాజరు సరిపోవడం లేదని దీనితో కార్మికులు పెన్షన్ పొందే అవకాశం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



8 రోజుల కు మాత్రమే పని ఇస్తున్న బీడీ యాజమాన్యం కార్మికులకు 400 చొప్పున బీడీలు తమ కారటులో రాసి 20 హాజరులు (మాస్టారు) రిజిస్టర్లు రాయాలని డిమాండ్ చేశారు. నెలకి 26 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీడి కంపెనీలలో నాన్ పిఎఫ్ బీడీలు చేస్తున్న కార్మికులకు గత రెండు సంవత్సరాల నుండి పీఎఫ్ నంబర్లు, ఐడి కార్డు ఇవ్వడం లేదని వారికి రాని పిఎఫ్ వేతనాలు చెల్లిస్తూ దోపిడీ కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే పిఎఫ్ నంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టేకేదారులు తెస్తున్న ఒక్కొక్కబీడీ, గంపల నుండి రెండు నుంచి 6000 వేల వరకు బీడీని చాటు చేస్తూ వారు చాట్ చేసినటువంటి బీడీని వర్జినల్ బీడీలు కలుపుతూ ప్యాకింగ్ చేస్తూ మార్కెట్ చేస్తున్నారని, కానీ కార్మికులకు మాత్రం చాటు చేసినటువంటి బీడీకి వేతనము కూలి డబ్బులు చెల్లించకుండా ఎగ్గొడుతు దోచుకుంటున్నారని అన్నారు. చాట్ చేసినటువంటి బీడీకి వేతనం, తునికాకు ఇవ్వాలని, లేనియెడల బీడీచాట్ చేసే విధానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కొత్త కొత్త పద్ధతులతో దోపిడి రూపాలు మారుస్తూ కార్మికుల శ్రమ దోచుకుంటూ బీడీ యాజమాన్యాలు కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు. చాట్ చేసిన బీడిని ఒరిజినల్ బీడీ లో కలుపుతూ మార్కెట్లో అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నారని, కార్మికులకు మాత్రం కూలి చెల్లించకుండా నష్టం చేస్తున్నారని అన్నారు.
ఈ సమస్యలను పరిష్కరించడానికి (డీసీఎల్) లేదా, (ఏ సి ఎల్,)అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తో బీడీ యాజమాన్యాన్ని పిలిచి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. బీడీ అండ్ చుట్ట కార్మికుల చట్టం 1966 రూల్ 37 సబ్ రూల్ 2 ప్రకారం కార్మికులకు పని కల్పించని రోజులకు రోజువారి వేతనం చెల్లించాలని చట్టం చెబుతుందనీ.
కానీ చట్టాన్ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న శివాజీ బీడీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేనిచో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బక్కన్న,రామలక్ష్మణ్,గంగన్న,గఫూర్, లక్ష్మి,గంగాధర్,శివలింగ,రమేష్,సత్యం ,రాజేశ్వర్,నరేష్,లక్ష్మణ్, నర్సయ్య ,కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు



ఖానాపురం (మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు' కార్యక్రమంలో బాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జాడి అమ్యుత్ ఆధ్వర్యంలో గ్రామంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొనగా, లబ్ధిదారులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కదురు సారయ్య, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, వార్డు సభ్యులు చాగంటి నరేష్, జాడి వెంకటేష్, గట్టి రవి, రేఖ గణేష్, బైరి స్వామి, కొండి కొమ్మాల్, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కొండి వెంకటమ్మ, మక్క దేవి, మద్ది నర్సయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఎండీ రషీద్ ,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ ప్రభుత్వ భూముల్లో అక్రమాల కూల్చివేత డ్రైవ్

-కాప్రా తహసీల్దార్ కార్యాలయం...

జవహర్ నగర్, నవంబర్ 09:(వార్త ప్రతినిధి)





కాప్రా మండల పరిధి జవహర్ నగర్ లోని సర్కారు భూముల్లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు.

గిర్దావర్ సత్యనారాయణ సమక్షంలో సోమవారం మోహన్ రావు కాలనీ, గబ్బిలాల్ పేట్ లలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను జేసీబీ సాయంతో కూల్చివేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ – జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, కబ్జాదారులు కట్టడాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సర్కారు భూములను అమాయక పేదలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ప్రత్యేక నజర్ పెట్టామని, త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, జవహర్ నగర్ ప్రాంతంలోని భూముల్లో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శివ్వంపేటలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (10):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, నల్లమల టైగర్ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్వగృహంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బుర్ర మురళి గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,గుండ్లపల్లి సర్పంచ్ నర్సింలు, దంతంపల్లి సర్పంచ్ నర్సింలు,బిమ్లా తండా సర్పంచ్ దుర్గా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద కృష్ణ గౌడ్,వేణు రెడ్డి,వారాల గణేష్,కొత్త గొల్ల యాదగిరి, కుమ్మరి హనుమంతు, గొట్టుముక్కల వీరస్వామి, వంజరి నాగభూషణం, కమలయ్య,వెంకటేష్, ప్రభు లింగం గౌడ్,వర్రె మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,రాములు యాదవ్, నీరుడి ఆంజనేయులు, మహేష్ యాదవ్,సోను, సల్మాన్,నిశాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌చందాలో అత్యంత వైభవంగా భీమన్న జాతర

లక్ష్మన్ చందా, నవంబర్ 9(మీ వార్త)



లక్ష్మణ్‌చంద మండల కేంద్రంలోని శ్రీ భీమన్న జాతర, భీమన్న కళ్యాణము మరియు అగ్ని గుండ ప్రవేశం అత్యంత వైభవంగా జరిగింది.
భక్తుల కోలాహలం, తప్పెట్ల వాయిద్యంతో భీమన్న కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అగ్ని గుండ ప్రవేశం చేశారు. బండారు బాసంతం తర్వాత భీమన్న స్వామిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.
ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ కులస్తులు, పెద్ద మనుషులు, నచ్చన రవి, మస్కాపురం రవి, సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు. జాతరను విజయవంతం చేయడానికి గ్రామస్తులు, యువకులు కృషి చేశారు.

ప్రకృతి ఒడిలో పరుగుల పండుగ

- ఈ నెల 29న భాగ్యనగర నందనవనంలో ఫారెస్ట్ ట్రైల్ రన్
- 1,500 మందికి పైగా రన్నర్లు పాల్గొనే అవకాశం
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి



బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 09(మన మీ వార్త)

ఆరోగ్యకరమైన జీవనశైలి, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఉప్పల్ రన్నర్స్ ఆధ్వర్యంలో, ఈ నెల 29న ఆదివారం నారపల్లి సమీపంలోని భాగ్యనగర నందనవనంలో ఫారెస్ట్ ట్రైల్ రన్ -- 2026 నిర్వహించనున్నట్లు సంస్థ ఫౌండర్ దేవయాని, ఫౌండర్ ప్రెసిడెంట్ సునీల్ చెన్నోజు తెలిపారు. ఈ పరుగులో 5కే, 10కే, 16కే, 24కే విభాగాల్లో 1,500 మందికి పైగా రన్నర్లు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రకృతి ఒడిలో పచ్చని అటవీ వాతావరణంలో నిర్వహించే ఈ పరుగు ద్వారా ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రన్‌కు ముందు రోజు నిర్వహించే ఎక్స్‌పోలో రన్నర్లకు టీ-షర్టులు, గూడీ బ్యాగులు అందజేయనున్నారు. పరుగు పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఫినిషర్ మెడల్ అందించడంతో పాటు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వివరించారు. అన్ని వయసుల వారిని పరుగుల వైపు ప్రోత్సహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని వారు తెలిపారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం

టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..

వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. 1969లో నక్సల్బరి ఉద్యమంతో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఎందరో విప్లవకారులు ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. ప్రజల విముక్తి కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరుల త్యాగాలు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

భాగ్యనగర్ తండాలో

పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యం

వర్షాల నేపథ్యంలో వ్యాధుల నివారణకు గ్రామవ్యాప్తంగా బ్లీచింగ్ చల్లింపు..

ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం:

సర్పంచ్ బానోత్ హీరాలాల్

కారేపల్లి : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పారిశుధ్య పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, ప్రజారోగ్య పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాల అనంతరం ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామంలో నిరంతరం పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, నంద, రమేష్, రాందాస్, గణేష్, రాధా, లకన్, రాకేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి ఆఫర్ పేరుతో సైబర్ మోసాల వల..

ప్రజలూ తస్మాత్ జాగ్రత్త

ఎయిర్‌టెల్ పేరుతో రూ.2 వేల నకిలీ కానుక..

లింక్ తెరిస్తే బ్యాంకు ఖాతాలకు ముప్పు..

అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ సూచన

కారేపల్లి : పండుగల వేళ ప్రజలకు ఉచిత కానుకల ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నునావత్ సాగర్ తెలిపారు. దీపావళి కానుకగా ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ రూ.2,000 నగదు అందిస్తోందంటూ వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న సందేశాలు నకిలీవని పేర్కొన్నారు. ఇలాంటి సందేశాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ఉచిత కానుకల మాటున మోసం..ఎయిర్‌టెల్ పేరుతో వస్తున్న లింక్‌లకు ఆ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు. గుర్తుతెలియని లింక్‌లను తెరిస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాల సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరే ప్రమాదం ఉందన్నారు. ఉచిత నగదు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని తెలిపారు.

వైరా నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి : వెలుగుల పండుగ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా, నవంబర్ 9(మీ వార్త)

ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి లాగిన్‌లో నమోదైన ప్రతి దరఖాస్తుకు నిబంధనల ప్రకారం సముచిత సమాధానం అందించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



అటల్ పెన్షన్ యోజన అమలులో నిర్మల్ జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు

అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) అమలులో 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లా 95 శాతం నమోదు లక్ష్యాన్ని సాధించి ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. జిల్లాలో మొత్తం 56,145 మంది ఈ పథకంలో చేరగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విశేష కృషి చేశారు. ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఎఫ్ఆర్‌డీఏ సీజీఎం ఆశుతోష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అవార్డును అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్‌డీఎం రాంగోపాల్‌ను అభినందించారు. జిల్లాకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- సమ డెంటల్ ఆసుపత్రిలో అందుబాటులో అన్ని రకాల దంత వైద్య సేవలు
- సమ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సమ

మీ వార్త నవంబర్ 9 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రం.... పేదలు, నిరుపేదలు, మధ్య తరగతి ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమ దంత వైద్యశాల డాక్టర్ సమ అన్నారు. ఆస్పత్రి 11వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు.మానవ శరీరంలో దంతాలు చాలా బలమైనవని దంత సమస్యలు ఎలాంటివి ఉన్న అజాగ్రత్త చేయకుండా వెంటనే వైద్యులను



సంప్రదించాలన్నారు. పేదలు నిరుపేదలు ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తారని వారికి అందుబాటులో దంత వైద్యాన్ని ఉంచాలని ఆలోచనతో తమ ఆసుపత్రి ప్రతి వార్షికోత్సవం రోజున రెండు రోజులపాటు ఉచిత దంత వైద్య శిబిరాన్ని గత 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము సూర్యాపేటలోనే కాకుండా ఖమ్మం, నకిరేకల్, నల్లగొండ, మోత్కూరు, తిరుమలగిరి, నూతనకల, తుంగతుర్తి,నేరేడుచర్ల, హాలీయ, మునగాల, హుజూర్నగర్ ప్రాంతాల్లో మా ఆసుపత్రి బ్రాంచీలు ఉన్నాయని తెలిపారు. దంత సమస్యలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ నెల 9,10 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సూర్యాపేట పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే దంత వైద్యానికి సంబంధించి సమస్యలుంటే 9063777867 నెంబర్ ను సంప్రదించాలని వారు కోరారు.

గ్రామాల్లో కోతుల బెడద.. అడవులు తగ్గడమే కారణమా?

మనుషుల తప్పిదాలే వన్యప్రాణులకు శాపం..

ఆలోచించాల్సిన సమయం ఆసన్నం

కమ్మర్‌పల్లి : గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నాయి. ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, పండ్లు, కూరగాయల తోటలను ధ్వంసం చేయడం, రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అయితే కోతులు అడవులను వదిలి గ్రామాల బాట పట్టడానికి ప్రధాన కారణం ఏమిటి? ఒకసారి ఆలోచిస్తే సమాధానం మనుషుల దగ్గరే కనిపిస్తుంది. అభివృద్ధి పేరుతో అడవులను నరికివేయడం, చెట్లను తొలగించడం, అటవీ ప్రాంతాలను క్రమంగా తగ్గించడం వల్ల వన్యప్రాణుల సహజ ఆవాసాలు కనుమరుగవుతున్నాయి. అడవుల్లో ఆహారం, నీరు, ఆశ్రయం లభించకపోవడంతో కోతులు జనావాసాల వైపు వస్తున్నాయి. ఒకప్పుడు అడవుల్లో స్వేచ్ఛగా జీవించిన కోతులు



నేడు గ్రామాల్లో ఆహారం కోసం వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. మనుషులు తమ అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేస్తూ, ఇప్పుడు వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని వాటిని నిందించడం ఎంతవరకు సమంజసం?

తప్పు కోతులదా.. మనుషులదా?

ప్రకృతిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. అడవులు వాటి నివాసాలు. వాటి ఆవాసాలను మనమే క్రమంగా తగ్గిస్తూ, వాటి మనుగడకు ఆటంకం కలిగిస్తున్నాం. అందుకే కోతుల సమస్యను కేవలం వన్యప్రాణుల ఇబ్బందిగా కాకుండా



పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న సంకేతంగా గుర్తించాలి. ఇప్పటికైనా అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి, చెట్ల నరికివేతను అరికట్టాలి. కోతులకు ఆహారం వేయకుండా, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. అటవీ శాఖ అధికారులు కూడా కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి. అడవులను కాపాడితేనే వన్యప్రాణులు అడవుల్లో ఉంటాయి. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. కోతుల బెడదకు పరిష్కారం వాటిని నిందించడం కాదు.. వాటి ఆవాసాలను కాపాడటం!

అవుసులపల్లిలో పోలీసుల విస్తృత తనిఖీలు.. 75 వాహనాలు స్వాధీనం

మెదక్ : నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుసులపల్లి గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో 90 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు, రెండు బొలెరోలు, నాలుగు ఆటోలను కలిపి మొత్తం 75 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ఉనికిని పరిశీలించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో వేలిముద్రలను సేకరించి పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతాల వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చిన్న దూరమైనా హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, స్ట్రాప్ బిగించుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై గ్రామస్థులకు



అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు బాలికతో ఆమె అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకున్నా పోక్సో చట్టం ప్రకారం నేరమేనని, నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని, వారి భద్రత, నేరాల నియంత్రణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామస్థులకు అందుబాటులో ఉండేందుకు వీఓపీ ఏఎస్ఐ విఠల్‌ను నియమించినట్లు వెల్లడించారు.

ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షాలపై దేశద్రోహులు, విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా ఉన్నారంటూ చేసిన ఆరోపణలపై ప్రధాని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో తాను చేసిన సవాల్ ఇప్పటికీ అలాగే ఉందని, ఏ సమయంలోనైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు.

జవాన్లు మోదీ వ్యాఖ్యలను నమ్మలేదంటూ..

దీపావళి సందర్భంగా భద్రతా సిబ్బందిని ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై రాహుల్ గాంధీ స్పందించారు. ప్రసంగం వింటున్న జవాన్ల ముఖ కవళికలను చూస్తే ప్రధాని చెప్పిన మాటలను వారు నమ్మలేదని అర్థమవుతోందంటూ వ్యాఖ్యానించారు. తమను నక్సలైట్లుగా అభివర్ణించారని పేర్కొంటూ, ఎవరు దేశద్రోహులు? విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నదెవరు? అనే అంశాలపై చర్చకు రావాలని మోదీని కోరారు. చర్చ తర్వాత ప్రధాని ఒక్క జవాన్ ముందు కూడా నిలబడలేరంటూ విమర్శించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది ఎవరు? విదేశీ శక్తుల



ప్రభావంలో ఉన్నది ఎవరు? అనే అంశాలపై ప్రజలకు స్పష్టత రావాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు తాను ఎప్పుడైనా సిద్ధమేనని పునరుద్ఘాటించారు.

బస్తర్‌లో జవాన్లతో మోదీ దీపావళి

ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా సిబ్బందితో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశంలో సాయుధ నక్సలిజం తగ్గుముఖం పట్టినప్పటికీ, ముప్పు పూర్తిగా తొలగిపోలేదని పేర్కొన్నారు. 'దిమాగీ నక్సల్స్' పేరుతో కొన్ని సంస్థలు, రాజకీయ పార్టీల్లోకి చొరబడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి శక్తులను గుర్తించి ఎదుర్కోవాలని భద్రతా సిబ్బందికి పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వాలపై మోదీ విమర్శలు

నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే భద్రతా సిబ్బందికి గత ప్రభుత్వాలు తగిన స్వేచ్ఛ ఇవ్వలేదని ప్రధాని విమర్శించారు. నక్సలైట్లు దాడులకు పాల్పడినప్పుడు ధీటుగా స్పందించే అవకాశం భద్రతా దళాలకు ఉండేది కాదని అన్నారు. తమ ప్రభుత్వం మాత్రం అవసరమైన నిర్ణయాలు తీసుకునే పూర్తి స్వేచ్ఛను భద్రతా బలగాలకు కల్పించిందని పేర్కొన్నారు.

గతంలోనూ విదేశీ శక్తుల అంశంపై సవాల్

గతంలోనూ విదేశీ శక్తుల ప్రభావంపై ప్రధాని మోదీని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. భారత ఆర్థిక వ్యవస్థపై విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశాలపై మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమని అప్పట్లోనే సవాల్ విసిరారు. తాజాగా బస్తర్ పర్యటనలో ప్రధాని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మరోసారి అదే సవాల్‌ను రాహుల్ గాంధీ పునరుద్ఘాటించడంతో రాజకీయంగా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

డీలిమిటేషన్ బిల్లు కోసమే పార్లమెంట్ ప్రొరోగేషన్ ఆలస్యం

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, ఇప్పటివరకు అధికారికంగా ప్రొరోగ్ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. డీలిమిటేషన్ బిల్లును ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలనే ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం ఈ జాప్యం చేస్తోందని ఆరోపించింది. లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సమయం కల్పించడమే దీని వెనుక ఉద్దేశమని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మోదీకి ఖర్గే నాలుగు లేఖలు!

డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గత ఆరు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీకి నాలుగు సార్లు లేఖలు రాశారని జైరాం రమేశ్ వెల్లడించారు. అయినప్పటికీ ప్రధాని నుంచి సానుకూల స్పందన రాలేదని ఆరోపించారు. పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, సమావేశాలను అధికారికంగా ప్రొరోగ్ చేయలేదని పేర్కొన్నారు.

కౌల్ అండ్ శక్ధేర్ పుస్తకాన్ని ప్రస్తావిస్తూ..

భారత పార్లమెంటరీ విధానాలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథం 'కౌల్ అండ్ శక్ధేర్' ఎనిమిదో సంచికలోని 192వ పేజీని జైరాం రమేశ్ ప్రస్తావించారు. సాధారణంగా సభ నిరవధిక వాయిదాకు, సమావేశాల ప్రొరోగేషన్‌కు మధ్య రెండు నుంచి నాలుగు రోజుల వ్యవధి ఉంటుందని అందులో పేర్కొన్నట్లు తెలిపారు. అదే పేజీలోని ఫుట్‌నోట్ 53 ప్రకారం, 2015 నాటి వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ వ్యవధి



28 రోజులుగా నమోదైందని గుర్తుచేశారు. 2024లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రధాని మోదీ ప్రత్యేక సందేశం కూడా పంపారని పేర్కొన్నారు.

2008 నాటి రికార్డును ప్రస్తావించిన కేంద్ర మంత్రి

2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలోనూ పార్లమెంట్ సమావేశాలు 87 రోజుల పాటు ప్రొరోగ్ కాలేదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాశారు. దీనిపై జైరాం రమేశ్ స్పందిస్తూ.. అప్పట్లో ప్రత్యేక పరిస్థితుల కారణంగా అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే ఈ జాప్యం జరిగిందని పేర్కొన్నారు.

డీలిమిటేషన్ బిల్లుపై మరోసారి పోరాటం!

2008 నాటి పరిస్థితులకు, ప్రస్తుత పరిస్థితులకు చాలా తేడా ఉందని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. అమిత్ షాకు సమయం కల్పించి, డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవడానికే ప్రస్తుత జాప్యం జరుగుతోందని ఆరోపించారు. గతంలో 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రతిపక్షాల ఐక్యత కారణంగా ఈ బిల్లు విషయంలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటాయని స్పష్టం చేశారు. అమిత్ షా అనుసరిస్తున్న బుల్డోజర్ రాజకీయాలను ఎదుర్కొంటామని జైరాం రమేశ్ హెచ్చరించారు.

88 రోజులుగా ప్రొరోగేషన్ పెండింగ్!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న ముగిశాయి. నవంబర్ 9 నాటికి ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు పూర్తయ్యాయి. దీంతో 2008లో నమోదైన 87 రోజుల రికార్డు అధిగమించబడిందని కాంగ్రెస్ పేర్కొంది. అయితే, పార్లమెంట్ సమావేశాలను అధికారికంగా ప్రొరోగ్ చేయడానికి రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదని జైరాం రమేశ్ ప్రస్తావించిన నిబంధనల ఆధారంగా చర్చ జరుగుతోంది. పార్లమెంట్ సమావేశాల ప్రొరోగేషన్ ఆలస్యంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష చర్చ జరగాలన్న కాంగ్రెస్ డిమాండ్ నేపథ్యంలో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

88 రోజులుగా ప్రొరోగ్ కాని పార్లమెంట్!

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 88 రోజులు గడిచినా, ఇప్పటికీ అధికారికంగా ప్రొరోగ్ (సమావేశాల ముగింపు ప్రకటన) కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటరీ చరిత్రలో అరుదైన పరిణామంగా నిలిచిన ఈ ఘటనతో 2008లో నమోదైన 87 రోజుల రికార్డు బద్దలైంది. ఆగస్టు 13న లోక్‌సభ, రాజ్యసభలను నిరవధికంగా వాయిదా వేసినప్పటికీ, అధికారికంగా ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ కాలేదు. నవంబర్ 9 నాటికి ఈ వ్యవధి 88 రోజులకు చేరింది.

రాజ్యాంగ సవరణ కోసమేనా జాప్యం?

వర్షాకాల సమావేశాలకు అధికారికంగా ముగింపు ప్రకటించకపోవడంతో పార్లమెంట్‌ను తక్కువ వ్యవధిలోనే తిరిగి సమావేశపరిచే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును మరోసారి ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరిస్తోందనే చర్చ జరుగుతోంది. ప్రతిపాదిత 131వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టి, లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచాలనే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మార్పులతో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయాలన్నది కేంద్రం లక్ష్యంగా చెబుతున్నారు.

గతంలో బిల్లుకు ఎదురుదెబ్బ

2026 ఏప్రిల్ 17న జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీంతో బిల్లు ఆమోదం పొందలేదు. ఈ నేపథ్యంలో మరోసారి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ప్రొరోగేషన్‌కు రాజ్యాంగంలో గడువు లేదు

పార్లమెంట్ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ఎన్ని రోజుల్లోగా అధికారికంగా ప్రొరోగ్ చేయాలనే విషయంపై రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు లేదు. సాధారణంగా సభ నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు



రోజుల్లో ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని పార్లమెంటరీ విధానాలు సూచిస్తున్నాయి. ప్రస్తుత సమావేశాలను పొడిగించాలన్నా, ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలన్నా సంబంధిత నిబంధనల ప్రకారం ముందస్తు నోటీసులు అవసరం. కొత్తగా సమావేశాలను ఏర్పాటు చేయడానికి కనీసం 14 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే సమావేశాలు ఎక్కువకాలం ప్రొరోగ్ కాకుండా ఉన్నంత మాత్రాన అది రాజ్యాంగ విరుద్ధమని భావించలేము.

గతంలోనూ ఇలాంటి పరిణామాలు

భారత పార్లమెంట్ చరిత్రలో సభలు నిరవధికంగా వాయిదా పడిన తర్వాత కూడా ప్రొరోగేషన్ ఆలస్యమైన సందర్భాలు ఉన్నాయి.

2008: 87 రోజులు
1987: 76 రోజులు
1989: 54 రోజులు
2006: 49 రోజులు
2013: 49 రోజులు
1963: 41 రోజులు

2008లో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు జులై 21, 22 తేదీల్లో లోక్‌సభ సమావేశమైంది. అనంతరం సభను ప్రొరోగ్ చేయకుండా ఉంచారు. అక్టోబర్ 17న తిరిగి సమావేశమైన లోక్‌సభ, అక్టోబర్ 24న వాయిదా పడింది. డిసెంబర్ 10న మరోసారి సమావేశమైంది. ఈ క్రమంలో 87 రోజుల పాటు ప్రొరోగేషన్ జరగలేదు. తాజాగా ఆ రికార్డును ప్రస్తుత వర్షాకాల సమావేశాలు అధిగమించాయి.

కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు

పార్లమెంట్ సమావేశాలను ప్రొరోగ్ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. సాధారణంగా నిరవధిక వాయిదా తర్వాత రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని గుర్తుచేసింది. డీలిమిటేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణ బిల్లును మరోసారి ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందా? అని నిలదీసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా? అంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. మొత్తంగా పార్లమెంట్ సమావేశాల ప్రొరోగేషన్ జాప్యం, డీలిమిటేషన్ ప్రతిపాదనలు, మహిళా రిజర్వేషన్ల అమలు అంశాలు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు

జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధాన మంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబూదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు. "ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.

ఎర్రకోట పేలుడు తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో కేంద్ర భద్రతా సంస్థలు దేశవ్యాప్తంగా నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారణ చర్యలను ముమ్మరం చేశాయి. గత ఏడాది కాలంలో సరిహద్దులకు అవతల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై భద్రతా దళాలు విస్తృతంగా దాడులు నిర్వహించాయి. ఈ క్రమంలో 300 మందికి పైగా ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధం ఉన్నవారిని అరెస్టు చేయగా, విదేశాల్లో తలదాచుకున్న 73 మంది మోస్ట్ వాంటెడ్ నిందితులను భారత్‌కు తీసుకొచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఎర్రకోట పేలుడు నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి దాడులను అడ్డుకునేందుకు కేంద్ర నిఘా సంస్థలు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 23న 'ప్రహార్: జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహం' ను ప్రవేశపెట్టాయి. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తామని 2026 సెప్టెంబర్‌లో జరిగిన రాష్ట్రాల డీజీపీలు, కేంద్ర భద్రతా సంస్థల అధిపతుల ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ వ్యూహంలో భాగంగా పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'షహజాద్ భట్టి నెట్‌వర్క్'పై దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్లలో 100కు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 300 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న హ్యాండ్ గ్రెనేడ్లు, అక్రమ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 26న చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద గాదీచీను ఉగ్రవాద సంస్థగా కేంద్రం ప్రకటించినట్లు పేర్కొన్నారు.

విదేశాల నుంచి 73 మంది నిందితుల అప్పగింత

ఉగ్రవాదులకు విదేశాల్లో ఆశ్రయం లభించకుండా కేంద్రం దౌత్యపరమైన చర్యలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రత్యేక 'ఎక్స్‌ట్రాడిషన్ పోర్టల్'ను ప్రారంభించింది. గత ఏడాది కాలంలో వివిధ దేశాల నుంచి 73 మంది కీలక ఉగ్రవాద నిందితులను భారత్‌కు తీసుకొచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

పేలుడు పదార్థాల విక్రయాలపై నిఘా

బాంబుల తయారీలో ఉపయోగించే అమ్మోనియం నైట్రేట్ విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యువతలో ఉగ్రవాద భావజాలం వైపు మొగ్గుచూపే సంకేతాలు, ప్రవర్తనలో వచ్చే మార్పులపై కూడా నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు వెల్లడించారు. "ఎర్రకోట పేలుడు కేసు ప్రత్యేకమైనది. ఇందులో అత్యంత అర్హత కలిగిన నిపుణులు పాలుపంచుకున్నారు. ప్రస్తుతం అమ్మోనియం నైట్రేట్, ఇతర పదార్థాల విక్రయాలపై ఆకస్మిక తనిఖీలతో పాటు పలు నియంత్రణ చర్యలు అమల్లో ఉన్నాయి" అని ఓ అధికారి పేర్కొన్నారు.

పలు ఉగ్రవాద మాడ్యూళ్ల నిర్వీర్యం

కేంద్ర భద్రతా సంస్థలు దేశవ్యాప్తంగా పలు ఆపరేషన్లు నిర్వహించి ఉగ్రవాద మాడ్యూళ్లను నిర్వీర్యం చేసినట్లు తెలిపాయి. జైష్-ఎ-మొహమ్మద్ (జేవీవీ), లష్కరే-తైబా (గ్రామ) వంటి నిషేధిత సంస్థలకు మద్దతుగా పనిచేస్తున్న వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఖలిస్థాన్ అనుకూల శక్తులపై కూడా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఖలిస్థాన్ జిందాబాద్ ఫోర్స్ వంటి సంస్థల నెట్‌వర్క్‌లను దెబ్బతీసినట్లు పేర్కొన్నారు. ఈ చర్యలతో సరిహద్దుల గుండా జరిగే ఆయుధాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంతో పాటు, పలువురు కీలక వ్యక్తులు అరెస్టయ్యారని తెలిపారు. బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద ముప్పులపైనా నిఘా పెంచారు. అస్సోం, పశ్చిమబెంగాల్, త్రిపుర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో జమాత్-ఉల్-ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జేవీడీ) భావజాలంతో ప్రభావితమైన 27 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి.

పదేళ్లలోనే పెను మార్పు..

భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు

భారత్‌లో గత దశాబ్ద కాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. ఈ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు భారత్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. 2011లో దేశంలో అత్యంత పేదరికంలో ఉన్నవారి సంఖ్య 27.1 శాతంగా ఉండగా.. 2023 నాటికి అది 2.6 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. 'ది బిజినెస్ స్టాండర్డ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. భారత్ దాదాపు 49.6 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుంచి బయటపడేసింది. అమెరికా, రష్యా దేశాల మొత్తం జనాభా కంటే ఇది ఎక్కువ. ప్రపంచంలో పేదరికం అత్యంత వేగంగా తగ్గిన దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని నివేదిక పేర్కొంది. రోజుకు 4.2 డాలర్ల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకునే దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక ప్రమాణం ప్రకారం కూడా భారత్‌లో పేదరికం 2011లో 57.7 శాతం ఉండగా.. 2023 నాటికి 16.1 శాతానికి తగ్గింది. అయితే పేదరికాన్ని కొలిచే విధానాల్లో వచ్చిన మార్పులు కూడా ఈ గణాంకాలపై కొంత ప్రభావం చూపి ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పేదరికం తగ్గుదల ఒకేలా లేదని నివేదిక తెలిపింది. ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రాంతంలోనే దేశంలోని పేదల్లో 57 శాతం మంది నివసిస్తున్నట్లు వెల్లడించింది.

వాయిదాల వలయంలో కృష్ణా, గోదావరి బోర్డులు!

-మొదటిపేజీ తరువాయి

(జీఆర్ఎంబీ) సమావేశం కూడా పలుమార్లు వాయిదా పడింది. దీంతో రెండు నదులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చలు ముందుకు సాగడం లేదు.

వాయిదాల వలయంలో సమావేశాలు

రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ, ప్రాజెక్టుల నిర్వహణ, టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు వంటి కీలక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన బోర్డుల సమావేశాలే నిర్వహణకు నోచుకోవడం లేదు. భేటీల నిర్వహణకు నిర్ణయాలు తీసుకుంటున్నా, వివిధ కారణాలతో వాయిదాలు పడుతుండటంతో జల వివాదాలపై అనిశ్చితి కొనసాగుతోంది.

ఆరుసార్లు వాయిదా పడిన కేఆర్ఎంబీ భేటీ

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 21వ సమావేశం నిర్వహణలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. తొలుత మే నెలలో నిర్వహించాలని నిర్ణయించిన ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కారణంగా వాయిదా పడింది. అనంతరం ఆగస్టు, అక్టోబర్ నెలల్లో నిర్వహించాల్సిన భేటీలు కూడా జరగలేదు. అక్టోబర్ 26న సమావేశం జరగాల్సి ఉండగా, తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణ అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రితో రాష్ట్ర ప్రభుత్వ సమావేశం ఉన్నందున వాయిదా పడింది. మరుసటి రోజు నిర్వహించాల్సిన భేటీ కూడా జరగలేదు. ఆ తర్వాత నవంబర్ 5న జరగాల్సిన సమావేశం సైతం వాయిదా పడింది. మురసు తుపాను ప్రభావంతో అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నందున సమావేశాన్ని వాయిదా వేయాలని ఏపీ కోరగా, బోర్డు అంగీకరించింది. ఇలా కేఆర్ఎంబీ 21వ సమావేశం ఆరుసార్లు వాయిదా పడినట్లు సమాచారం.

పూర్తిస్థాయి భేటీకి 22 నెలల విరామం

కృష్ణా బోర్డు పూర్తిస్థాయి సమావేశం చివరిసారిగా 2025 జనవరి 21న జరిగింది. అదే ఏడాది జూన్ 27న ఉద్యోగుల వేతనాల రికవరీకి సంబంధించి హైకోర్టు తీర్పుపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం మాత్రమే నిర్వహించారు. అయితే అది పూర్తిస్థాయి సమావేశం కాదు. దీంతో కీలక జల సమస్యలపై సమగ్రంగా చర్చించేందుకు బోర్డు భేటీ జరగక చాలాకాలం గడిచింది.

20 నెలలుగా జీఆర్ఎంబీ సమావేశం లేదు

కృష్ణా బోర్డు తరహాలోనే గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు కూడా వాయిదాల బాట పట్టాయి. జీఆర్ఎంబీ



18వ సమావేశాన్ని తొలుత ఆగస్టు 18న నిర్వహించాలని నిర్ణయించారు. అయితే తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం, అజెండా అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు తలెత్తడంతో సమావేశం వాయిదా పడింది. ఆ తర్వాత అక్టోబర్ 30న నిర్వహించాల్సిన భేటీ కూడా మరోసారి వాయిదా పడింది.

జీఆర్ఎంబీ సమావేశం చివరిసారిగా 2025 ఏప్రిల్ 7న జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు మరో సమావేశం నిర్వహించలేదు. గోదావరి బోర్డు పరిధిలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను చర్చించాలన్న ఏపీ ప్రతిపాదనలపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో సమావేశం నిర్వహణలో జాప్యం కొనసాగుతోంది.

ప్రాజెక్టులపై రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు

ఇప్పటికే కేంద్ర జల సంఘం, సాంకేతిక సలహా మండలి అనుమతులు పొందిన ప్రాజెక్టులను తిరిగి చర్చించడం సమంజసం కాదన్నది తెలంగాణ వాదన. మరోవైపు, గోదావరి బోర్డు పరిధిలోని ప్రాజెక్టుల అంశాలను అజెండాలో చేర్చాలని ఏపీ కోరుతోంది. ఈ అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు ముందుకు సాగడం లేదు. కృష్ణా బోర్డు పరిధిలోనూ నీటి పంపిణీ, ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగం, టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు వంటి అంశాలపై విభేదాలు కొనసాగుతున్నాయి. తెలంగాణకు సంబంధించిన అభ్యంతరాలు, డిమాండ్లను బోర్డు సమావేశాల్లో చర్చించి పరిష్కరించాల్సి ఉంది. అయితే సమావేశాల నిర్వహణలో జాప్యం కారణంగా కీలక అంశాలపై చర్చలు, నిర్ణయాలు వాయిదా పడుతున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారం కోసం బోర్డుల భేటీలు ఎప్పుడు జరుగుతాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

తెలంగాణలో చివరి దశకు ఎస్ఐఆర్!

-మొదటిపేజీ తరువాయి

తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

25 వేల నోటీసులపైనే విచారణ

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ దాదాపు చివరి దశకు చేరింది. ఇప్పటివరకు 2,61,74,795 మంది ఓటర్ల పేర్లకు ఆమోదం లభించింది. గత షెడ్యూల్ ప్రకారం నవంబర్ 9న తుది జాబితా ప్రకటించాల్సి ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం గడువును ఈ నెల 30 వరకు పొడిగించింది. ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించిన ఎన్యుమరేషన్ ప్రక్రియలో 2,64,73,616 మంది మాత్రమే స్పందించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారి పేర్లను పరిశీలన అనంతరం తొలగించి, ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది.

45 లక్షల మందికి పైగా చిరునామా మార్పు

ఎన్యుమరేషన్ దశలోనే రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే పరిస్థితి ఏర్పడింది. వీరిలో 9,22,229 మంది మరణించినట్లు గుర్తించారు. మరో 45,18,963 మంది నివాసాలు మారినట్లు, 11,25,546 మంది అందుబాటులో లేనట్లు, 6,70,203 మంది ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నట్లు సీఈవో కార్యాలయం వెల్లడించింది. వీరితో పాటు 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కానివారు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నవారిని గుర్తించి మొత్తం 92,88,181 మందికి నోటీసులు జారీ చేశారు. వీరిలో 32,36,659 మంది ఓటర్ల పేర్లు 2002 నాటి జాబితాలో లేవని, మరో 60,50,918 మందిని అనామలీస్ కేటగిరీలో చేర్చినట్లు అధికారులు తెలిపారు.

నోటీసులకు స్పందించి ఓటు హక్కు కాపాడుకున్న 91 లక్షల మంది

నోటీసులు అందుకున్న వారితో పాటు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 91.10 లక్షల మంది అవసరమైన పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకున్నట్లు అధికారులు వెల్లడించారు.



హైదరాబాద్ పరిధిలోనే సుమారు 40 లక్షల మంది ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకున్నట్లు సమాచారం.

నోటీసుల జాబితాలో ఉన్నవారిలో సుమారు 54 వేల మందిని అనర్హులుగా గుర్తించి పేర్లు తొలగించాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే ఓటు నమోదు చేసుకున్నవారేనని పేర్కొన్నారు. మరోవైపు, నోటీసుల జాబితాలో లేని 1,70,65,846 మంది ఓటర్లు సురక్షిత జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అభ్యంతరాల సమయంలో మరో 4,88,417 మంది ఓటు నమోదు కోసం ఫారం-6 సమర్పించారు. దీంతో నోటీసులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది.

తుది జాబితా తర్వాతా దరఖాస్తుకు అవకాశం

ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య సుమారు 2.70 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లు ఇప్పటికీ దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈ నెల 26 వరకు నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల పరిశీలనకు గడువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నవంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. తుది జాబితా వెలువడిన తర్వాత కూడా అర్హులైన వారు తమ పేరు లేకపోతే సంబంధిత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్సీ), ఏరియా



ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. వైద్య సేవల విస్తరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన చికిత్సను చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

కేసీఆర్ తప్పులకు ప్రజలపై అప్పుల భారం..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి సుమారు రూ.20 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దలేకపోయారని సీఎం విమర్శించారు. 2024 జనవరి 1 నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను పదో తేదీలోపు విడుదల చేస్తున్నామని, ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతి నెలా 20వ తేదీలోపు బిల్లులు చెల్లిస్తున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక తప్పిదాల కారణంగా ప్రతి ఏడాది భారీగా నిధులు రుణాల చెల్లింపులకే కేటాయించాల్సి వస్తోందన్నారు. తాము వ్యక్తిగత ఇబ్బందులు ఎదుర్కొన్నా రాష్ట్ర ఆర్థిక బాధ్యతలను విస్మరించడం లేదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు.

పాలమూరు ప్రజలను కేసీఆర్ మోసం చేశారు

పాలమూరు జిల్లా నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ ఈ ప్రాంత రుణం తీర్చుకుంటారని ప్రజలు ఆశించారని రేవంత్‌రెడ్డి అన్నారు. పాలమూరు నుంచే పోటీ చేసి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకున్నారని, అయితే కేసీఆర్ ఈ ప్రాంత ప్రజల ఆశలను వమ్ము చేసి గజ్వేల్‌కు వెళ్లారని విమర్శించారు. పాలమూరు ప్రజల గుండెలపై తన్ని కృష్ణా నదిలో కలిపేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు ప్రాంతంలో వలసలు ఆగలేదని, కొడంగల్ ప్రాంత ప్రజలకు సాగునీరు, వ్యవసాయ పరంగా ఆశించిన ప్రయోజనాలు అందలేదని అన్నారు. గతంలో కందుల పంటకే పరిమితమైన రైతులు ఇతర పంటలు పండించే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుకు ప్రాధాన్యం

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకుంటామని కొందరు చెబుతున్నారని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడుతుంటే ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించారని, ఆ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని తెలిపారు.

కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి రావడానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందోనని ఎద్దేవా చేశారు. గడ్డం పెంచినా, పది జన్మలు ఎత్తినా రేవంత్‌రెడ్డి కాలేరని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి కావాలంటే గుండె ధైర్యం, నమ్మినవారి కోసం నిలబడే త్యాగగుణం ఉండాలని అన్నారు.

రూ.9,050 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి, లగచర్ల బహిరంగ సభ వేదికగా మొత్తం రూ.9,050 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, నాచారం గ్రామం నుంచి కొత్వాల్‌గూడ వరకు రేడియల్ రోడ్-2 తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడంగల్ ప్రాంతంలో పరిశ్రమలు, రహదారులు, సాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, పాలమూరు ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

చారిత్రక బావులకు కొత్త ఊపిరి..

తెలంగాణలో మొదలైన 'మీ బావి' ఉద్యమం

రాష్ట్రంలో తీవ్రమవుతున్న నీటి సంక్షోభం, వేగంగా అడుగంటుతున్న భూగర్భ జలాల సమస్యను అధిగమించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన వారసత్వ పరిరక్షణ సంస్థ "అకర్మా" నడుం బిగించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వందలాది చారిత్రక బావులను పరిరక్షించి, పునరుద్ధరించే లక్ష్యంతో "మీ బావి" పేరుతో ఓ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. నిర్లక్ష్యానికి గురైన ఈ వారసత్వ కట్టడాలకు చట్టపరమైన రక్షణ కల్పించి, వాటిని క్రియాశీల జల వనరులుగా, భూగర్భ జల రీఛార్జ్ వ్యవస్థలుగా మార్చడమే ఈ ఉద్యమం ప్రధాన ఉద్దేశం. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా "సూపర్ ఎల్ నినో" ప్రభావంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందని అకర్మా సంస్థ విశ్లేషిస్తోంది. ఈ నేపథ్యంలో, సాంప్రదాయ నీటి నిల్వ పద్ధతులైన బావులను పునరుజ్జీవింపజేయడం ద్వారా సుస్థిర పరిష్కారం కనుగొనవచ్చని సంస్థ భావిస్తోంది. కేవలం బావులను బాగుచేయడమే కాకుండా, ప్రభుత్వ విధానాల్లో మార్పులు తీసుకురావడం, ప్రజలు, ఇతర భాగస్వాములను ఇందులో కలుపుకొనిపోవడం ద్వారా శాశ్వత ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే తాము పరిరక్షించిన కొన్ని బావుల ద్వారా ఏటా 500 లక్షల లీటర్లకు పైగా నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలమట్టం పెరగడానికి దోహదపడుతోందని అకర్మా సంస్థ ప్రతినిధులు తెలిపారు. నీటిని కేవలం వినియోగ వస్తువుగా కాకుండా, అందరి ఉమ్మడి వారసత్వ సంపదగా చూడాలని, దాని సంరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఈ ఉద్యమం పిలుపునిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 13న సాయంత్రం 4:30 గంటలకు బంజారాహిల్స్‌లోని కేటీఆర్ పార్కులో బావుల పరిరక్షణపై ఓ ప్రత్యేక చర్చాగోష్ఠి ఏర్పాటు చేశారు. దీంతో పాటు, కేటీఆర్ పార్కుతో పాటు ఇతర ప్రజా ప్రదేశాలలో చారిత్రక బావుల ఛాయాచిత్ర ప్రదర్శనను కూడా నిర్వహించనున్నారు. తద్వారా సాంప్రదాయ నీటి నిల్వ సాంకేతికత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించనున్నారు.

కొడంగల్‌లో కుటుంబసభ్యుల నడుమ రేవంత్ పుట్టినరోజు వేడుక..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను వికారాబాద్ జిల్లాలోని తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన నివాసంలో అర్ధాంగి గీత, కుమార్తె నైమిషారెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డి, మనవడి సమక్షంలో సీఎం కేక్ కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఒకవైపు దీపావళి పర్వదినం, మరోవైపు పుట్టినరోజు కావడంతో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో పర్యటించారు. అక్కడ గోరిపల్లి సుమిత్ర, శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం వారి ఇంట్లోనే ప్రజాప్రతినిధులతో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనాన్ని స్వీకరించారు. భోజనం అనంతరం సీఎం చుట్టూ చేరిన స్థానిక చిన్నారులతో కలిసి ఆయన దీపావళి టపాసులు కాల్చారు. చిన్నారులందరికీ స్వయంగా పెన్నులను బహూకరించి వారిని ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రికి పుట్టినరోజు సందర్భంగా కొడంగల్ నివాసంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు రేవంత్ రెడ్డికి సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ స్పందిస్తూ, "నా మిత్రుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు సేవ చేయడంలో నిరంతరం విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

కేరళ ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ కూడా స్పందిస్తూ, "నా ప్రియ మిత్రుడు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. తన దార్శనికత, నాయకత్వంతో తెలంగాణ రూపురేఖలను మార్చడంలో ఆయన చేస్తున్న కృషి నిరంతరం కొనసాగాలి.

తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు

కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదు

ఎమ్మెల్యే డి .సుధీర్ రెడ్డి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కన్నెపల్లి ,మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర పోయిన వాళ్లను తీవ్రమైన పదజాలంతో మాట్లాడాడు. బర్రెలు కాసేవారు చిన్నవారు కాదు.....వాళ్ళు పైసా పైసా కూడబెట్టి మంచి ఉన్నతమైన స్థానం కు ఎదిగారు. నన్ను బర్రెలు కాసేవారు అంటే నేను బాధపడను. నివు మాత్రం ఎలాంటి కస్టం లేకుండా భూమిపై కన్నువేసి అక్రమంగా సంపాదించినవని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు. మేము కన్నెపల్లి మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి నీళ్ళు పోతున్నాయి ఎత్తండి అన్నాం. ఇరువై వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది ఎత్తండి అని మేము చెప్పడం జరిగింది. ఎన్డీఎస్ఏ కూడా రిపోర్ట్ కన్నెపల్లి నుండి నీటిని లిఫ్ట్ చేయచ్చు అని చెప్పింది. రాష్ట్రంలో ఉన్న కరువు కరణం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎందుకంటే ఉన్న నీళ్లను ఎత్తకుండా కిందికి వదిలారు. నీకు కక్ష్యసాదింపు లో బాగంగా కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదు గత వర్షాకాలంలో నీళ్ల ప్రవాహం ఎంత ఉన్నదో తెలుసు. 93.5దగ్గర నీటి ప్రవాహం ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయవచ్చు. అక్కడ నుండి పంపు హౌస్ కు వెళ్ళడం జరిగింది అక్కడకు వెళ్తే మమ్ములను లోపలికి రాకుండా పోలీస్ లు అడ్డుకున్నారు. అక్కడ లోపలికి పోకుండా అడ్డుకోవడంతో మాకు అనుమానం వచ్చింది ఎందుకుంటే మేడిగడ్డ దగ్గర శబ్దం వచ్చింది అందుకే ఇక్కడ కూడా కన్నెపల్లి దగ్గర లోపలికి రానివ్వలేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు దగ్గర బరాజ్ లేదు మోటర్లతోనే పంపింగ్ చేస్తున్నారు సీతారామ దగ్గర కూడా బారజ్ లేదు. .పట్టిసీమ దగ్గర కూడా బరాజ్ లేదు..కానీ నీటి పంపింగ్ అవుతుంది . బ్యారేజ్ ఎప్పుడూ అవసరం నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఎండాకాలంలో అసరం అవుతుంది. తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు అని అనేక సందర్భాల్లో నిరూపితం అయింది. మేము పోయి నిలదీసిన తర్వాత దేవాదుల ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేసి ఒక్క రోజు రెండు రోజు నడిపించి ఆఫ్ చేశారు. 80నుండి 120రోజుల పాటు నీటిని లిఫ్ట్. చేసుకునే అవకాశం మనకు ఉన్నది లిఫ్ట్ చేయకుండా ఎన్డీఎస్ఏ సాకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా తమాషా చేస్తోంది. రాష్ట్రంలో రైతులు సాగుకు,త్రాగుకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతుంటే వీళ్ళు ఏం చేస్తున్నారు. దద్దమ్మ కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు . రిటైర్డ్ ఇంజనీర్ లను అవమానకరమైన మాటలు మాట్లాడుతాడు. రానున్న రోజుల్లో హైద్రాబాద్ లో త్రాగు నీటి సమస్య వస్తె ప్రజలే నిన్ను నివు కోరుకున్న ట్రీట్మెంట్ ఇస్తారు. హైద్రాబాద్ ప్రజలు చాలా తెలివైన వారు నీ తమ్ముడు 9తరగతి చదివి ఇప్పుడ స్వచ్ బయో కు చైర్మన్ అవుతాడు అల్లుడికి మెడికవర్ హాస్పిటల్.....ఇంకో తమ్ముడు కు ఇంకో కంపెనీ. నీ



మనవడికి ఫుట్ బాల్ ఇస్తామని మెస్సి ఇక్కడకు తెప్పిస్తివి. నీ అన్న తిరుపతి రెడ్డి ఏం పదవి లేకున్న కొడంగల్ లో కలెక్టర్ సైతం సెల్యూట్ చేస్తాడు . కేసీఆర్ పెట్టిన ఎస్టిపి ల ద్వారా గ్రీన్ వాటర్ సప్లై చేస్తున్నారు.అది కేసీఆర్ ఘనతనే. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తాం అంటున్నావ్ నీతో సాధ్యం కాదు.

దేశంలో అనేక రాష్ట్రంలో డ్యామ్ లు కొట్టుకుపోయి అక్కడకు ఎన్డీఎస్ఏ పోదు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వదు ముందస్తు ప్రణాళికలు లేకుండా ఉంటే నష్టం వస్తుంది అని ముందే ప్లాన్ చేశాం .యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కేసీఆర్ ఆలోచన చేశారు. నీ భాషను సరిచేసుకోవాలి అని మేము కోరుతున్నాం. జైపాల్ రెడ్డి పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని పేపర్ లో చూస్తున్నాం. జైపాల్ రెడ్డి పేరు తీస్తే ఆయన ఎంత కోపం ఉండేనో అందరికీ తెలుసు. తిరుపతి రెడ్డి ఏం పదవి ఉన్నది అని కలెక్టర్, ఆర్డీఓ లు రావాలి నిండు సభలో రెవెన్యూ మంత్రి పచ్చి అబద్ధాలను మాట్లాడాడు. టీమ్స్ హాస్పిటల్ నిర్మించడానికి వచ్చినప్పుడు మా ముఖ్యమంత్రి కేసీఆర్ ను నేను రిక్వెస్ట్ చేశాను....ఒక్క రిజర్వాయర్,కావాలి..పార్క్ కావాలి....పోలీస్ స్టేషన్ కావాలి అని అడిగాను. వెంటనే జీవో ఇచ్చారు ....అప్పుడు కానీ ఈ ప్రభుత్వం వచ్చాక జీవో రద్దు చేశారుని అన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పది ఏండ్ల ప్రభుత్వం లోపల కేసీఆర్ హయంలో ఏం చేయలేదని అంటున్నాడు రేవంత్ రెడ్డి. నేను మూడు ఏండ్లలో అన్ని చేశాను అంటున్నాడు పది ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉండే....ఇప్పుడు మూడు ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉన్నది ఒక్కసారి చూస్కో మేము అప్పుడు టిడిపి లో ఉన్నాం అనాడు కాలిపోయిన మోటర్లు అసెంబ్లీ ముందు తెచ్చి ధర్నా చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత ఘోరంగా ఇబ్బందులు పడ్డారు. అప్పుడు ఇదే రేవంత్ రెడ్డి ధర్నాలో కూసున్నారు. ఎస్సార్ ఎస్పీ కాలువ పూర్తి అయిన తర్వాత 5;6జిల్లాలోకి నీళ్ళు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది కానీ చుక్క నీళ్లు రాలేదు. అప్పుడు మేము పెద్ద ఎత్తున ఆందోళన చేశాం.ఢిల్లీలో కూడా పెద్ద ఎత్తున ధర్నాలు చేశాం. బాబ్లీ ప్రాజెక్టు కోసం ధర్నాలు చేస్తే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు. మేము చివరికి సుప్రీం కోర్టు కు కూడా వెళ్లడం జరిగింది. నాడు కేసీఆర్ హయంలో ఎక్కడ కూడా కరువు మండలాలు లేవు....అప్పుడు వరద నష్టం ఉండే.....ఇప్పుడు కరవు నష్టం అంటున్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద నీటిని ఎత్తిపోసి నీళ్లు ఇచ్చాం. ఆరోజు రాత్రి మేడిగడ్డ దగ్గర బాంబు పేలింది అని అక్కడ రైతులు అంటున్నారు. ఏదో కుట్ర జరిగినది అని అంటున్నారు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర ఇప్పుడు కూడా టు టీఎంసీల నీరు ఉన్నది రాష్ట్రంలో కరువు తెచ్చింది నివు...కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు,దేశాలు చేతులెత్తేశాయి.కానీ కేసీఆర్ అధైర్య పడకుండా ధైర్యం చెప్పారు. ప్రతి ఒకరిని కాపాడుకుంటాను అని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం నాకు సంబంధం లేదు అని చేతులు ఎత్తేశాడు. చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో అన్నారు కరువు వచ్చిన తెలంగాణకు ఇబ్బంది లేదని అన్నారు. తెలంగాణలో భూముల రెట్లు పెరిగాయి అన్నారు.ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు మిషన్ భగీరథ పథకం ఇక్కడ అమలు చేసిన తర్వాత ఆ పథకం కేంద్రం అమలు చేసింది దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తి నీ ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు. కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు. ఇక్కడ కాదు మాట్లాడాల్సింది ఊర్లోకి వెళ్ళి పోలీస్ లు లేకుండా రా పోదాం ప్రజలను అడుగుదాం. పెన్షన్ లు ఎక్కడ పోయాయి..మహిళలకు ఫ్రీ బస్ అన్నావ్ మగవారికి డబుల్ ఛార్జీలు చేశావు. నేను రాజకీయంగా ఎప్పటి నుండో ఉన్నా మా నాన్న రాజకీయ నాయకుడు...నివు ఏంటి ప్రింటింగ్ ప్రెస్ నడిపించే వాడివి గోడల మీద రాసేవాడివి.....అది కూడా రెంట్ కట్టకపోతే ఓనర్ నోటీస్ ఇచ్చాడు. బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..ఇంకా మోసపోరని అన్నారు. మా నాయకులను అనడం ఏంటి.....నేను 7సార్లు గెలిచాను. నివు ఏంటి....గడుపు వస్తె గెలుస్తావు నీ గురించి అంత తెల్సు.. డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా నిన్ను చి కొడుతున్నారు నేను రైతు కుటుంబంలో పుట్టాను...వరంగల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరిస్తారు . నివు బద్మాష్ వీ....దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు. మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అన్నారు హరీష్ రావు ఎందుకు అప్పజెప్పడం లేదు ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యి.. రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.నీళ్ళు ఇవ్వు అన్ని మండలాలను ప్రకటించి ఆర్థిక సాయం చెయ్యి. విత్తనాలు కొంటే డిక్లరేషన్ ఇవ్వాలని అంట...మాకు ఏం సంబంధం లేదని ఇదెక్కడి పరిస్థితి. గడ్డం గురించి మాట్లాడతారా.....ఎవరికి నష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెంచుతారు తీసేస్తారు ..నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను మొన్న ఆరు ఏండ్లు తీసేసాను...ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నానని అన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు బైకులు ఎదురెదురుగా ఢీ..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైత్రంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.అతనితో ఉన్న మామ సిద్ధారెడ్డికి కాలు విరగగా.. సీఎస్‌పురానికి చెందిన డ్రైవర్ పాశం వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రులకు తరలించారు. పాశం వెంకటేశ్వర్లును ఒంగోలు తరలించగా.. సిద్ధారెడ్డిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

అత్యంత అసంభవం:

ట్రంప్ : ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో మరోసారి యుద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు అత్యంత తక్కువ అని అన్నారు. అయితే.. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు, హోర్మూజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశాలపై గట్టి ఒప్పందం కుదరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ డీల్‌కు ఇరాన్ అంగీకరించకపోతే తాము మరోసారి సైనిక దాడులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో అమెరికా 3 విమాన వాహక యుద్ధనౌకలను మోహరించిందని, అవి పూర్తిస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే.. వాటిని ధ్వంసం చేస్తే పునర్నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టొచ్చని, అందుకే అలాంటి చర్యలు తీసుకోవడం తనకిష్టం లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పశ్చిమాసియా దేశాలు దౌత్య ప్రయత్నాలను వేగవంతం చేశాయి. ఖతార్ రాజుతో ట్రంప్ చర్చలు జరిపారు. మరోవైపు.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ.. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, పాకిస్థాన్, టర్కీ సహా పలు దేశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు. అయితే.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాత్రం చర్చల్లో తక్షణ పురోగతి కనిపిస్తోందని చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా లేవని ఆయన వ్యాఖ్యానించారు.

మధ్యప్రదేశ్‌లో దీపావళి విషాదం..

2 ప్రమాదాల్లో 12 మంది మృతి..

రెండు కుటుంబాలు బుగ్గి

భోపాల్: మధ్యప్రదేశ్‌లో దీపావళి రాత్రి పెను విషాదం చోటుచేసుకున్నది. రెండు వేర్వేరు అగ్నిప్రమాద ఘటనలు జరిగాయి. ఆ ప్రమాదాల్లో 12 మంది మృతిచెందారు. రెండు కుటుంబాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. కట్నీ, సియోని జిల్లాల్లో ఆదివారం రాత్రి ఈ ప్రమాదాలు జరిగాయి. కట్నీ జిల్లాలోని బర్హి పట్టణంలో ఓ అగర్వాల్ కుటుంబానికి చెందిన ఆరుగురు అగ్నిప్రమాదానికి బలయ్యారు. మూడు అంతస్తుల భవనంలో కింద క్రాకర్ షాపు ఉన్నది. అయితే పైఅంతస్తులో ఓ కుటుంబం నివసిస్తోంది. రాత్రి ప్రమాదం జరగడంతో మంటలు పైకి వ్యాపించాయి. నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో ఆరుగురు కాలి బూడిదయ్యారు. మృతులను పూరన్ అగర్వాల్, చంద్రకళ, పూనమ్, ఆర్యా, అన్వీగా గుర్తించారు. ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. తెల్లవారుజామున మృతదేహాలను వెలికితీశారు. షార్ట్ సర్క్యూట్ లేదా దీపాల వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇక సియోనీ జిల్లాలోని చాపారా పట్టణంలో మరో ప్రమాదం జరిగింది. ఓ నగల వ్యాపారి ఇంట్లో ప్రమాదం జరగడంతో ఆరుగురు మృతిచెందారు. మృతులను కుందన్ లాల్ సోనీ, రాజ్‌కుమారి సోనీ, రీతూ సోనీ, స్మృతి సోనీ, సూర్య సోనీ, ఆదిత్య సోనీగా గుర్తించారు. మరో నలుగురు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అగ్నిప్రమాద సమయంలో ఇంట్లో పది మంది ఉన్నారు. గాఢ నిద్రలో ఉనప్పుడు ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. రెండు ఘటనలు మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదాన్ని నింపాయి.

మైలార్‌దేవ్‌పల్లిలో వరుసఅగ్నిప్రమాదాలు.

రంగారెడ్డి దీపావళి పండుగ వేళ రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో వరుస అగ్నిప్రమాదాలు కలకలం రేపాయి. కాటేదాన్ పారిశ్రామికవాడలోని హెచ్‌కే ప్లాస్టిక్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం జరగగా, మరోవైపు దాసరి బస్తీ సమీపంలోని డెకరేషన్ గోదాంలోనూమంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

వివరాల్లోకి వెళితే.

ఒకేరోజు రెండు అగ్నిప్రమాదాలు జరగడంతో పండుగ వేళ ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇళ్ల మధ్యలో ఉన్న డెకరేషన్ గోదాంలో మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల నివాసితులు ప్రాణభయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాలకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రాంతంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం, నివాస ప్రాంతాల మధ్య ఇలాంటి గోదాంల నిర్వహణపై సరైన పర్యవేక్షణ లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అక్రమ వ్యాపారాలపై అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

పరిగి : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసారు. కోస్గిలో మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు వెళ్తుండగా పరిగి వద్ద నరేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందుకు అదుపులోకి తీసుకుంటున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారుర.

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం..

గోదాముల్లో ఎగిసిపడ్డ మంటలు

హైదరాబాద్ : కూకట్ పల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పేపర్ టీ కప్పులు, ప్లేట్ల తయారీ కంపెనీలో సోమవారంతెల్లవారుజామున మంటలు చెలరేగాయి. తరువాత పక్కనే ఉన్న నెయ్యి, కుర్‌కురే, హల్దీరామ్ స్టాక్ గోదాములకు వ్యాపించాయి. మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. నాలుగు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేసారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాధమికంగా నిర్ధారించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వీలైనన్ని నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషి

బాక్స్ టైప్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

పాల్గొన్న మంత్రి పొన్నం, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి 46వ డివిజన్ లో యూడిఐఎఫ్ నిధులతో 1.5 కోట్ల తో బాక్స్ టైప్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తర్వాత అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దాం . కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తాం. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నాం.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్: ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష: ప్రజావాణి కార్యక్రమానంతరం పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అత్యధిక దరఖాస్తులు పెండింగ్లో ఉన్న జిల్లా పంచాయతీ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ ఆర్టీసీ ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను దరఖాస్తుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ఎట్టి పరిస్థితులను నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించి అర్జీదారుకు సమాచారం తెలియజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం చేయలేని అర్జీలు వస్తే దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలని పేర్కొన్నారు.సీఎం ప్రజావాణికి సంబంధించిన అన్ని



దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 4,880 అర్జీలకు పరిష్కారం:2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వల కోసం ఆధునిక సైలోలు

వరంగల్ : పంట చేతికొచ్చిన వెంటనే ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితుల నుంచి రైతులను గట్టెక్కించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రణాళిక రూపొందిస్తోంది. రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకుని మార్కెట్లో మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకునేలా రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలు (భారీ ధాన్యం నిల్వ కేంద్రాలు) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తొలి దశలో 20 ప్రాంతాల్లో వీటిని నిర్మించేందుకు కసరత్తు చేస్తోంది. ధాన్యం నిల్వలో నష్టాలను తగ్గించడంతో పాటు రైతులకు మెరుగైన ధరలు అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.మంత్రి సైలోల ఏర్పాటుపై చర్చించారు. ధాన్యం తేమను పరీక్షించడం, శుభ్రపరచడం, ఆరబెట్టడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వ చేయడం వంటి అన్ని సదుపాయాలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అవసరమైన స్థలాలు, నిధులు, నిర్మాణ వ్యయం, నిర్వహణ విధానాలపై అధికారులు ప్రాథమికంగా అంచనాలు రూపొందించాలని సూచించారు. సైలోల నిర్మాణం, నిర్వహణ వ్యయాలతో పాటు నిధుల సమీకరణ, అద్దె చెల్లింపుల విధానాన్ని కూడా పరిశీలించాలని ఆదేశించారు.పంట కోసిన వెంటనే వరి ధాన్యంలో సుమారు 25 శాతం తేమ ఉంటుం దని మంత్రి వివరించారు. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు, భద్రంగా నిల్వ చేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో రైతులు అప్పటి మార్కెట్ ధరలకే విక్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీంతో ధరలు తక్కువగా ఉన్న సమయంలోనూ ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఆధునిక సైలో కేంద్రాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ శాతాన్ని సుమారు 12 శాతానికి తగ్గించి నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ విధంగా నిల్వ చేసుకుంటే మార్కెట్లో ధరలు అనుకూలంగా ఉన్నప్పుడు రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకోవచ్చని చెప్పారు. తేమను తగ్గించి నాణ్యతను కాపాడిన ధాన్యానికి క్వింటాకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు ధర లభించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ వంటి వరి రకాలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఆదరణ పెరుగుతోందని వివరిం చారు. తొలి విడతలో 20 ప్రాంతాల్లో సైలోలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం అనువైన ప్రాం తాలను గుర్తించాలని, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్ర దింపులు జరిపి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన పెట్టుబడులు, నిర్వహణ బాధ్యతలు, రైతులకు అందించే సేవల ఖర్చు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.సైలోల వ్యవస్థ అందుబాటులోకి వస్తే ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులపై ఉండే తక్షణ విక్రయ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. పంటను భద్రపరుచుకునే సదు పాయంతో పాటు మార్కెట్ ధరలను బట్టి విక్రయించుకునే వెసులుబాటు లభించనుంది. అయితే ఈ ప్రణాళిక అమలుకు సంబంధించి స్థలాల ఎంపిక, పెట్టుబడులు, నిర్వహణ విధానాలపై ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయాలు కీలకం కానున్నాయి.

బిజినెస్

ఎన్విడియా సీఈవో జేన్‌సన్‌పై దర్యాప్తు..

షాక్‌లో టెకీ ప్రపంచం

న్యూయార్క్: టెకీ ప్రపంచంలో సంచలన ఘటన జరిగింది. అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ సీఈవో జేన్‌సేన్ హువాంగ్‌పై వ్యక్తిగత దర్యాప్తు మొదలుపెట్టారు. చైనీస్ గూఢాచారితో ఆయన రిలేషన్‌లో ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో కంపెనీ బోర్డు సభ్యులు దర్యాప్తునకు పూనుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్విడియా కంపెనీకి విశేషమైన గుర్తింపు ఉన్నది. అయితే కంపెనీ కానీ, దేశ రహస్యాలు బయటకు పొక్కడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తెలిపారు. ఇక తాను మరో వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్లు జేన్‌సేన్ అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన తన భార్య, పిల్లలకు క్షమాపణలు చెప్పారు. చైనీస్ వ్యాపారి అలిస్ హువాంగ్‌తో జేన్‌సేన్ వివాహేతర సంబంధాన్ని కొనసాగించినట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే అలిస్ హువాంగ్.. బీజింగ్ స్పై అంటూ ఇటీవల అమెరికా మీడియాలో కథనం ప్రచురితమైంది. తాను చేసిన పనికి పూర్తి బాధ్యతలను తీసుకోనున్నట్లు జేన్‌సేన్ ప్రకటించారు. ఎన్విడియా కంపెనీ ఉద్యోగుల బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనట్లు ఆయన అంగీకరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద టెకీ కంపెనీల్లో ఎన్విడియా ఒకటి. ప్రస్తుతం అభివృద్ధిలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు చెందిన హార్డ్‌వేర్‌ను ఆ కంపెనీ రూపొందిస్తుంది. ఆ కంపెనీలో గత 30 ఏళ్లుగా జేన్‌సేన్ ఇంచార్జీగా ఉన్నారు. తైవాన్‌లో ఆయన జన్మించారు. తొమ్మిదేళ్ల వయసులో ఆయన ఫ్యామిలీతో అమెరికాకు వలసవెళ్లారు. ఓరేగాన్ స్టేట్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ చేశారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ



చేశారు. ల్యాబ్ పార్ట్నర్ లోరి మిల్స్‌ను ఆయన పెళ్లాడు. ఆమె కూడా ఎలక్ట్రికల్ ఇంజినీర్. ఆ జంటకు ఇద్దరు సంతానం. 1993లో ఎన్విడియాను హువాంగ్ స్థాపించారు. దానికి ముందు ఆయన ఏఎండీ చిప్ తయారీ కంపెనీలో చేశారు. గ్రాఫిక్స్‌ను ప్రాసెసింగ్ చేసే కంపెనీగా ఎన్విడియాకు పేరున్నది. కంప్యూటర్ గేమ్స్‌కు కీలకమైన టెక్నాలజీని ఆ కంపెనీ తయారు చేస్తుంది. ప్రస్తుతం ఆ కంపెనీ తన ఫోకస్‌ను ఏఐకి మార్చింది. ఎన్విడియా మైక్రోచిప్ కంపెనీ విలువ సుమారు 4.5 ట్రిలియన్ల డాలర్లు. ఓపెన్‌ఏఐ, మెటా సంస్థలకు చిప్‌లను డెవలప్ చేసి ఇస్తుంది. విదేశీ ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్న నేపథ్యంలో జేన్‌సేన్ హువాంగ్‌ను విచారించనున్నట్లు ఎన్విడియా బోర్డు డైరెక్టర్లు ఓ ప్రకటనలో తెలిపారు. అపార అనుభవం, విశేష గుర్తింపు ఉన్న జేన్‌సేన్ హువాంగ్‌పై ఆ కంపెనీ దర్యాప్తు చేపట్టడం టెకీ ప్రపంచం నివ్వెరపోతున్నది. ప్రస్తుతానికి కంపెనీ లీడర్‌షిప్‌లో ఆయనే కొనసాగనున్నట్లు బోర్డు పేర్కొన్నది.

‘చాయ్’ నుంచి ‘సోర్స్ కోడ్’ వరకు..
కార్పొరేట్ చరిత్రలో గూఢచర్యం కొత్తేం కాదు..!



ఇంటర్నెట్ డెస్క్: చైనీస్ ‘గూఢచారి’తో అమెరికా చిప్ దిగ్గజం ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ అనైతిక బంధం టెక్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఈ ఘటనతో ‘పారిశ్రామిక గూఢచర్యం వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. శత్రువులను ఆర్థికంగా కుంగదీసేందుకు ఇదో బలమైన ఆయుధం. కొన్నిసార్లు ఇది బాధిత దేశాల ఆధిపత్యాన్ని, బలాబలాలను తారుమారుచేసిన సందర్భాలూ చరిత్రలో ఉన్నాయి. ‘ది గ్రేట్ ఇండియన్ రాబరీ’, ‘సబ్‌మెరైన్ కుంభకోణం’ వంటి ఘటనలే ఇందుకు ఉదాహరణ..!

చైనా ‘చాయ్’ దొంగిలించి..

భారతీయులకు ‘టీ’ అలవాటు చేసింది బ్రిటిషర్ల అన్న సంగతి తెలిసిందే. అయితే, ఈ ‘చాయ్’ పేటెంట్ హక్కులు మాత్రం బ్రిటన్‌వి కాదు. 19వ శతాబ్దంలో చైనా నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ ఈ వ్యాపారాన్ని దొంగిలించింది. ఇందుకోసం గూఢచర్యానికి పాల్పడింది. అప్పట్లో తేయాకు వ్యాపారానికి చైనా గుత్తాధిపత్యం వహించింది. ఆ దేశం నుంచి కొనుగోళ్లను ఆర్థిక భారంగా భావించిన బ్రిటన్.. టీ పరిశ్రమ రహస్యాలను తెలుసుకునేందుకు స్కాట్లాండ్ వృక్ష శాస్త్రవేత్త రాబర్ట్ ఫార్చూన్‌ను కార్పొరేట్ గూఢచారి వలే చైనాకు పంపించింది. చైనీస్ వ్యాపారి వేషధారణలో ఆ దేశ తేయాకు తోటలకు వెళ్లిన రాబర్ట్.. అత్యంత చాకచక్యంగా దాదాపు 20వేల మొక్కలు, విత్తనాలు, తేయాకు సాగుకు సంబంధించిన వాణిజ్య రహస్యాలను సేకరించారు. నాడు భారత్‌ను పాలిస్తున్న ఈస్ట్ ఇండియా కంపెనీకి వాటిని అందించారు. అలా తేయాకు సాగు భారత్‌కు చేరింది. అంతేకాదు.. భారతీయులకు తేయాకు పెంచడంపై శిక్షణ ఇచ్చేందుకు కొంతమంది చైనీస్ టీ వర్కర్లను కూడా నియమించుకున్నట్లు పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.

అమెరికాకు తెలియకుండా..

1980ల్లో ప్రచ్ఛన్న యుద్ధం చివర్లో చోటుచేసుకున్న తోషిబా-కాంగ్స్‌బర్గ్ కుంభకోణం.. అంతర్జాతీయ వాణిజ్య చరిత్రలోనే అతిపెద్ద ఉల్లంఘనల్లో ఒకటిగా నిలిచింది. జపాన్‌కు చెందిన తోషిబా మెషిన్ కంపెనీ, నార్వేకు చెందిన కాంగ్స్‌బర్గ్ కంపెనీతో కలిసి.. నాటి సోవియట్ యూనియన్‌కు అధునాతన కంప్యూటర్ కంట్రోల్డ్ జచీజ మిల్లింగ్ మెషీన్ల (ప్రొపెల్లర్లు తయారు చేసే యంత్రాలు)ను విక్రయించింది. దీంతో పాటు న్యూమరికల్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్‌ను అక్రమంగా ఎగుమతి చేసింది. వాస్తవంగా సోవియట్‌కు ఈ టెక్నాలజీ విక్రయించకూడదనే జూజూవీ (పాశ్చాత్య దేశాల ఎగుమతి నియంత్రణ ఒప్పందం) నిబంధనలను ఉల్లంఘించి జపాన్ ఈ చర్యలకు పాల్పడింది. ఈ యంత్రాలను ఉపయోగించి తయారు చేసిన సోవియట్ సబ్‌మెరైన్‌ల ప్రొపెల్లర్లు మరింత నిశ్శబ్దంగా తయారయ్యాయి. దాంతో పాశ్చాత్య దేశాలు వాటిని గుర్తించడం కష్టమైంది. 1987లో ఈ విషయం బయటపడిన తర్వాత అమెరికా-జపాన్ సంబంధాలు దెబ్బతిన్నాయి. తోషిబా అధికారులపై నాడు అగ్రరాజ్యం కొంతకాలం ఆంక్షలు కూడా విధించింది.

ఐబీఎం వర్సెస్ హితాచీ..

అమెరికాకు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ ఐబీఎం రహస్యాలను తెలుసుకునేందుకు జపాన్‌కు చెందిన హితాచీ కార్పొరేట్ గూఢచర్యానికి పాల్పడింది. 1982లో ఈ ఘటన జరిగింది. హితాచీకి చెందిన కొందరు ఉద్యోగులు ఐబీఎం కొత్తతరం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లు, సోర్సు కోడ్ గురించిన రహస్య సాంకేతిక పత్రాలు, స్పెసిఫికేషన్లను తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇందుకోసం కొన్ని కంపెనీలకు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించారు. ఈ గూఢచర్యాన్ని ఎఫ్‌బీఐ అండర్‌కవర్ ఆపరేషన్ నిర్వహించి తెలుసుకుంది. దాంతో ఈ వ్యవహారం బయటపడింది. అనంతరం ఈ కేసు కోర్టుకెక్కగా.. హితాచీ తన నేరాన్ని అంగీకరించి జరిమానా చెల్లించింది.

బ్యాంక్ షేర్ల మెరుపులు..
ఎట్టకేలకు ఇలా ముగిసింది



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా షేర్లు పురోగమించడంతో బెంచ్ మార్క్ సూచీలు అస్థిర ట్రేడ్ సెషన్ ను సానుకూల నోట్‌తో ముగించాయి. సెన్సెక్స్ 107.25 పాయింట్లు లేదా 0.13 శాతం పెరిగి 81,106.65 వద్ద, నిఫ్టీ 58.25 పాయింట్లు లేదా 0.23 శాతం పెరిగి 25,044.65 వద్ద స్థిరపడ్డాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ట్రెంట్, నెస్లే ఇండియా నిఫ్టీ 50లో టాప్ లాభాలు పొందాయి. విస్తృత మార్కెట్లో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 0.55 శాతం, 0.1 శాతం పెరిగాయి. రంగాల వారీగా, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 3శాతానికి పైగా పెరిగి సహచరులను అధిగమించింది. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్ కేర్ కూడా మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ ఐటీ మాత్రం అత్యంత క్షీణించింది.

టెస్ట్ క్రికెట్‌లో ముష్ఫికర్ రహీం చరిత్ర..
తొలి బంగ్లా ఆటగాడిగా అరుదైన ఘనత

టెస్టుల్లో 7000 పరుగులు పూర్తి చేసిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్

వెస్టిండీస్‌తో రెండో టెస్టులో ఈ అరుదైన మైలురాయిని అందుకున్న ముష్ఫికర్

బంగ్లా తరఫున 5000, 6000 పరుగులు కూడా మొదట పూర్తి చేసింది ఇతనే

107 టెస్టులతో బంగ్లా తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగానూ రికార్డు



బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్-బ్యాటర్ ముష్ఫికర్ రహీం టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 7000 పరుగులు పూర్తి చేసిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వెస్టిండీస్‌తో సిల్హెట్ వేదికగా ఈరోజు ముగిసిన రెండో టెస్టు మ్యాచ్‌లో ముష్ఫికర్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టుకు దూరంగా ఉన్న 39 ఏళ్ల ముష్ఫికర్, రెండో టెస్టులో బరిలోకి దిగాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అతను 7000 పరుగుల మార్క్‌కు 43 పరుగుల దూరంలో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 34 పరుగులు చేసి అవుటయ్యాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో, మ్యాచ్ ఐదో రోజు ఆటలో భాగంగా రోస్టన్ చేజ్ బౌలింగ్‌లో ఒక సింగిల్ తీసి 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఈ చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 49 పరుగులు చేసి అతను నాటౌట్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగుల లక్ష్య ఛేదనలో 184/4 స్కోరు వద్ద ఉండగా, వెలుతురు మందగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. బంగ్లాదేశ్ తరఫున టెస్టుల్లో 5000, 6000 పరుగుల మైలురాళ్లను కూడా తొలుత అందుకున్నది ముష్ఫికర్ రహీమే కావడం విశేషం. ప్రస్తుతం 7000 పరుగులతో అగ్రస్థానంలో ఉన్న అతను, రెండో స్థానంలో ఉన్న మోమినుల్ హక్ (5293) కంటే 1747 పరుగులు, ఇప్పటికే రిటైరైన తమీమ్ ఇక్బాల్ (5134) కంటే 1906 పరుగులు ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. 2005లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌పై టెస్టు అరంగేట్రం చేసిన ముష్ఫికర్ రహీం, బంగ్లాదేశ్ తరఫున అత్యధిక టెస్టులు ఆడిన ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు 107 టెస్టులు ఆడిన అతను, దేశం తరఫున 100 టెస్టులు పూర్తి చేసిన ఏకైక ఆటగాడు. ఇప్పటికే వన్డే, టీ20 ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన ముష్ఫికర్, కేవలం టెస్ట్ క్రికెట్‌లో మాత్రమే బంగ్లాదేశ్‌కు తన సేవలు అందిస్తున్నాడు.

స్పోర్ట్స్

ఒకవైపు గాయాలు.. మరోవైపు భారత్ జోరు..
కివీస్‌కు కఠిన పరీక్ష!



న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే వరుసగా రెండు వన్డేల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. మంగళవారం జరిగే మూడో వన్డేలోనూ విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగనున్న ఈ పోరులో ఆతిథ్య న్యూజిలాండ్‌కు మాత్రం చావోరేవో పరిస్థితి. ఈ మ్యాచ్‌లో ఓడితే సిరీస్ చేజారినట్లే. మరోవైపు కీలక ఆటగాళ్ల గాయాలతో కివీస్ సతమతమవుతోంది. ఈ పరిస్థితుల్లో సొంతగడ్డపై భారత్‌ను అడ్డుకోవడం శాంట్నర్ సేనకు పెద్ద సవాలే. ఈ సిరీస్‌లో భారత బౌలర్లే ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. పేస్ దళం ధాటికి కివీస్ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. తొలి వన్డేలో 185 పరుగులకే కట్టడి కాగా.. రెండో మ్యాచ్‌లో 134 పరుగులకే కుప్పకూలింది. ముఖ్యంగా రెండో వన్డేలో గుర్నూర్ బ్రార్ 30 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బకొట్టారు. ఈసారి కూడా ఇదే జోరు కొనసాగించాలని భారత్ భావిస్తోంది. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్ విభాగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. రెండో వన్డేలో డారిల్ మిచెల్ (55), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (31) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ విఫలమవుతుండటంతో మిడిలార్డర్‌పై భారం పెరుగుతోంది. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్ ఈ మ్యాచ్‌లో బాధ్యత తీసుకోవాల్సి ఉంది. అయితే కివీస్‌కు మరో పెద్ద సమస్య గాయాలు. కుడి కాలి కండరాల గాయంతో సీనియర్ పేసర్ లాకీ ఫెర్గూసన్ చివరి రెండు వన్డేలకు దూరమయ్యాడు. రెండో మ్యాచ్‌లో హెల్మెట్‌కు బంతి తగలడంతో బ్లెయిర్ టిక్నర్ కూడా తదుపరి రెండు మ్యాచ్‌లు ఆడటం లేదు. అతడికి ఏడు రోజుల విశ్రాంతి తప్పనిసరి. దాంతో క్రిస్టియన్ క్లార్క్‌ను జట్టులోకి తీసుకున్నారు. దీంతో న్యూజిలాండ్ బౌలింగ్ విభాగం అనుభవలేమితో ఇబ్బంది పడే అవకాశముంది. భారత్ కూడా బ్యాటింగ్‌లో మెరుగుపడాల్సిన అవసరం ఉంది. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ 74 పరుగులతో జట్టుకు అండగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో మాత్రం టాప్ ఆర్డర్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఒక దశలో 113 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కేఎల్ రాహుల్ అజేయంగా 26 పరుగులు చేసి ఆదుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండటంతో విజయం దక్కింది. ఈసారి బ్యాటర్లు సమష్టిగా రాణిస్తే భారత్‌కు తిరుగుండదు. సొంతగడ్డపై ఆడుతున్న న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. టీ20 సిరీస్‌ను 2-3తో కోల్పోయిన కివీస్.. వన్డే సిరీస్‌లోనూ పరాభవం ఎదురుకాకుండా పోరాడాల్సిన పరిస్థితి. భారత బౌలర్ల జోరుకు కివీస్ బ్యాటర్లు అడ్డుకట్ట వేస్తారా? లేక గిల్ సేన మరో విజయంతో సిరీస్‌ను చేజిక్కించుకుంటుందా? అన్నది ఆసక్తికరం.

ఖవాజా చెప్పిందంతా నూటికి నూరు శాతం నిజం..
‘శాండ్‌పేపర్ గేట్’పై నోరు విప్పిన వార్నర్



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ గేట్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ ఘటనపై ఎనిమిదేళ్లుగా మౌనంగా ఉన్న ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్, ఎట్టకేలకు తన మౌనాన్ని వీడాడు. ఈ వివాదంపై ఇటీవల ఉస్మాన్ ఖవాజా చేసిన వ్యాఖ్యలకు పూర్తి మద్దతు ప్రకటించాడు. ఖవాజా చెప్పిందే నూటికి నూరు శాతం నిజమని, నిజానిజాలు బయటకు రావాల్సిన సమయం ఆసన్నమైందని వార్నర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పంచుకున్నాడు. ఈ వివాదంపై అప్పట్లో జరిగిన విచారణ ప్రక్రియను వార్నర్ తీవ్రంగా తప్పుబట్టాడు. అది లోపభూయిష్టంగా, హడావుడిగా జరిగిందని ఆరోపించాడు. “ఈ అంశంపై మాట్లాడి ఎనిమిదేళ్లు అవుతోంది. ఉస్మాన్ ఖవాజాకు నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను. నువ్వు చెప్పింది 100 శాతం నిజం. ఇప్పుడు అందరికీ నిజం తెలిసింది. ఎనిమిదేళ్ల తర్వాత ఎందుకు మాట్లాడుతున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇది ఉస్మాన్ కథ, అతను నమ్మిన విషయం. అప్పట్లో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ పక్కనే ఉస్మాన్ కూర్చున్నాడు. కానీ అతడిని విచారించలేదు. ఇది ఎలాంటి సమగ్ర విచారణో నాకైతే అర్థం కావడం లేదు” అని వార్నర్ నిలదీశాడు.

ఈ వివాదం తన కుటుంబంపై చూపిన ప్రభావం గురించి వార్నర్ భావోద్వేగంగా మాట్లాడాడు. ఇటీవలే తన కుమార్తెలకు ఈ ఘటన గురించి వివరించాల్సి వచ్చిందని తెలిపాడు. “గత రెండు రోజులుగా నా కుమార్తెలకు అసలేం జరిగిందో వివరిస్తున్నాను. ముఖ్యంగా నా 12 ఏళ్ల కుమార్తె ఐవీ, అప్పట్లో మా చుట్టూ అన్ని కెమెరాలు ఎందుకున్నాయని, మేం టీవీలో ఎందుకు ఏడ్చామని అడిగింది. అది చెప్పడం చాలా కష్టంగా అనిపించింది. కానీ, ‘అమ్మాయిలూ, ఎప్పుడూ నిజమే చెప్పండి, ఎందుకంటే అబద్ధాలు ఏదో ఒకరోజు బయటపడతాయి’ అని వారికి చెప్పాను” అని వార్నర్ పేర్కొన్నాడు. ఈ కష్టకాలంలో తన కుటుంబంతో పాటు స్టీవ్ స్మిత్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ కుటుంబాలు కూడా ఎంతో నరకాన్ని అనుభవించాయని గుర్తుచేసుకున్నాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా శాండ్ పేపర్ తో బంతి ఆకారాన్ని మార్చేందుకు ప్రయత్నించిన ఘటన ఆస్ట్రేలియా క్రికెట్‌లో పెను దుమారం రేపింది. ఈ ఘటనలో స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ మాత్రమే దోషులని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) తేల్చింది. దీంతో స్మిత్, వార్నర్‌పై 12 నెలలు, బాన్‌క్రాఫ్ట్‌పై 9 నెలల నిషేధం విధించింది. కాగా, ఈ బాల్ ట్యాంపరింగ్ కుట్ర గురించి కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే కాదని, పర్యటనలో ఉన్న జట్టు సభ్యులందరికీ ముందే తెలుసని ఖవాజా తెలిపాడు. “ఆ తప్పు మా అందరిదీ. కేవలం బ్యాటర్లు, బౌలర్లు లేదా సహాయక సిబ్బంది మాత్రమే కాదు.

ఇండస్ట్రీలోకి రాకముందే ముక్కుకు సర్జరీ చేయించుకున్నా.. ఆసక్తికర విషయాలు బయటపెట్టిన జాన్వీ కపూర్!



బాలీవుడ్ అందాల తార, దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. సినిమాల్లోకి రావడానికి ముందు తన తల్లి శ్రీదేవి పెట్టిన కండిషన్లు, ఆమె ఇచ్చిన సలహాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అంతేకాదు.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడానికి ముందే తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. తొలుత తాను సినిమాల్లోకి వస్తానంటే తల్లి శ్రీదేవి పెద్దగా ఆసక్తి చూపించలేదని, అయితే ఆ తర్వాత తన నిర్ణయానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. జాన్వీ కపూర్ తన తల్లి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి ఎప్పటికప్పుడు పలు సందర్భాల్లో మాట్లాడుతూనే ఉంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా తన కెరీర్‌కు సంబంధించి తల్లి ఇచ్చిన సలహాలను గుర్తు చేసుకున్నారు. తాను సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు ఆ విషయాన్ని మొదట శ్రీదేవికి చెప్పానని, అయితే ఆమె వెంటనే అంగీకరించలేదని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంటే సాధారణ విషయం కాదని, ఈ రంగంలోకి వస్తే జీవితాంతం నటనకే అంకితం కావాల్సి ఉంటుందని తన తల్లి చెప్పినట్లు వెల్లడించారు. ఈ వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, పూర్తి నిబద్ధతతో పనిచేయాల్సి ఉంటుందని శ్రీదేవి తనకు వివరించినట్లు చెప్పారు. మొదట్లో తనపై తల్లికి అంతగా నమ్మకం ఉండేది కాదని కూడా జాన్వీ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో జాన్వీ చెప్పిన మరో విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సినిమాల్లోకి రావడానికి ముందు తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. తన తల్లి సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఆ తర్వాతే తనలో నటిగా కొనసాగగల లక్షణాలు ఉన్నాయని శ్రీదేవి భావించినట్లు చెప్పుకొచ్చారు. అయితే జాన్వీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె అందం, సినీ రంగ ప్రవేశానికి ముందు చేసిన మార్పుల గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ఇప్పటికే పలుమార్లు తన వ్యక్తిగత రూపం, అందం గురించి జాన్వీ బహిరంగంగా మాట్లాడారు. అందం విషయంలో ఇతరులతో పోల్చుకోవడం సరికాదని, సోషల్ మీడియాలో కనిపించే అందమైన చిత్రాలను చూసి యువతులు తమను తాము తక్కువగా భావించుకోవద్దని సూచించారు.తన వ్యక్తిత్వం, అందం, కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాల్లో తల్లి ప్రభావం ఉందని జాన్వీ గతంలోనూ వెల్లడించారు.

బ్లాక్ అవుట్‌ఫిట్‌లో బ్యూటీ క్వీన్ త్రిప్తి దిమ్రి అందాల విందు





ఓటీటీలోకి వస్తున్న ‘గరివిడి లక్ష్మి’.. ఆనంది నటించిన బయోపిక్ ఎక్కడ చూడొచ్చంటే?

1980, 90వ దశకాల్లో తన జానపద పాటలు, బుర్రకథలు, కథాగానంతో ఉత్తరాంధ్ర ప్రజలను అలరించిన ప్రముఖ జానపద కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం ‘గరివిడి లక్ష్మి’. టాలీవుడ్ నటి ఆనంది టైటిల్ రోల్‌లో నటించిన ఈ సినిమా అక్టోబర్ 17న థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. తాజా సమాచారం ప్రకారం ‘గరివిడి లక్ష్మి’ సినిమా నవంబర్ 13, శుక్రవారం నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఓటీటీ విడుదల తేదీ, స్ట్రీమింగ్‌కు సంబంధించిన వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన వెలువడితే సినిమా డిజిటల్ రిలీజ్‌పై మరింత స్పష్టత రానుంది. ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లా గరివిడి గ్రామానికి చెందిన జానపద కళాకారిణి లక్ష్మి జీవితంలోని సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్న లక్ష్మి, భర్తకు అప్పటికే మరో పెళ్లి జరిగిందని తెలుసుకుని జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో ఆమె తల్లి దేవుడమ్మ తన కూతురికి అండగా నిలుస్తుంది. ఆ తర్వాత లక్ష్మికి బుర్రకథలు, జానపద పాటలపై ఆసక్తి పెరుగుతుంది. సత్తిబాబు పరిచయంతో అతడితో కలిసి ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. తన గాత్రంతో, కథాగానంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ క్రమంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. అయితే ఆమె జీవితంలో పేరు ప్రఖ్యాతులతో పాటు అనేక చేదు అనుభవాలు కూడా ఎదురవుతాయి. లక్ష్మి జీవితంలో సత్తిబాబు పాత్ర ఎలాంటి మలుపులు తీసుకొచ్చింది? ప్రేమ పేరుతో అతడు ఆమెను ఎలా మోసం చేశాడు? ఆమె పాడిన పాటలు, సంపాదించుకున్న గుర్తింపును ఇతరులు ఎలా సొంతం చేసుకున్నారు? కళాకారిణిగా ఎదిగిన లక్ష్మి వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు ఏమిటి? అనే అంశాలను ఈ సినిమాలో చూపించారు.అంతేకాదు, లక్ష్మికి తిరిగి గుర్తింపు తీసుకురావడానికి రాంబాబు చేసిన ప్రయత్నాలు, ఆమె జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు కథలో కీలకంగా నిలుస్తాయి. ఒక జానపద కళాకారిణి ప్రయాణం, ఆమె పోరాటం, కళకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలను ఈ చిత్రం తెరపై ఆవిష్కరించింది. ఈ సినిమాలో ఆనంది గరివిడి లక్ష్మిగా ప్రధాన పాత్ర పోషించగా, సీనియర్ నటి రాశి ఆమె తల్లి దేవుడమ్మ పాత్రలో కనిపించారు. వీకే నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

సూపర్ న్యాచురల్ హారర్ థ్రిల్లర్ ‘డెమోంటే కాలనీ 3’ ఆన్ ది వే



। తెలుగులో రిలీజై మంచి టాక్ తెచ్చుకున్న తమిళ ప్రాంచైజీల్లో ఒకటి ‘డెమోంటే కాలనీ ’ ఆర్ అజయ్ జ్ఞానముత్తు రచన, దర్శకత్వంలో ఇప్పటికే డెమోంటే కాలనీ 2 కూడా వచ్చిందని తెలిసిందే. ఇప్పుడిక థర్డ్ పార్ట్ టైం వచ్చేసింది. సూపర్ న్యాచురల్ హారర్ థ్రిల్లర్‌గా రాబోతున్న డెమోంటే కాలనీ 3 విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అరుల్ నిధి లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీ పలు వాయిదాల తర్వాత ఫైనల్‌గా 2027 పొంగళ్ కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. థర్డ్ పార్ట్‌లో అర్చనా రవిచంద్రన్ మీనాక్షి గోవింద రాజన్‌తోపాటు ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషించారు. శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ త్వరలోనే షురూ కానున్నాయి. 2015లో చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద గ్రాండ్ సక్సెస్ అందుకుంది డెమోంటే కాలనీ. మళ్లీ 8 ఏండ్ల తర్వాత వచ్చిన సీక్వెల్ పార్ట్‌లో అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512